

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 21 | ఆగస్టు | 2025 | పేజీలు : 23


# గోదావరి ఉగ్రరూపం



ఉధృతంగా సమ్మక్క బ్యారేజ్

ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద

గంట గంటకు పెరుగుతున్న గోదావరి ప్రవాహం

గోదావరి తీర ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

కన్నాయిగూడెం, ఆగస్టు 20(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకుల గూడెం (సమ్మక్క సాగరం ) వద్ద గోదావరి గంట గంటకు క్రమంగా పెరుగుతుంది. మంగళవారం మిగతా 7లో..



# మేడారం జాతరకు రూ. 150 కోట్లు

మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతర కు 150 కోట్ల నిధుల విడుదల

జనవరి 28 నుండి 31 వరకు మేడారం జాతర

జాతరకు ముందస్తుగా ప్రభుత్వ నిధులు విడుదల చేయడంలో మంత్రి సీతక్క కృషి

పంచాయతీరాజ్ శాఖకు అత్యధిక నిధులు

ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 20 (మేజర్ న్యూస్): ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతర నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం 150 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల మిగతా 2లో..

## పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు చెల్లించకుంటే వాహనం సీజ్

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




2 లో



## రాజీవ్ గాంధీ వల్లనే నేను మంత్రి స్థాయికి ఎదిగా

ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే నేను లీడర్ గా నిలిచా: మంత్రి కొండా సురేఖ

వరంగల్, ఆగస్టు 20, మేజర్ న్యూస్ , సూర్య: మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ హయాంలో స్థానిక సంస్థల్లో ఇచ్చిన రిజర్వేషన్ల వల్లనే తాను ఈనాడు మంత్రి స్థాయికి ఎదిగానని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే తాను లీడర్ గా నిలిచానని అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ మిగతా 2లో..

## యూరియా కొనుగోలు, ఇతర సమస్యల పరిష్కారానికై కలెక్టరేట్‌లో కాల్ సెంటర్ ఏర్పాటు



3 లో

## రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి



2 లో

## నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న జిల్లాలోని 9 షాపుల లైసెన్సులు రద్దు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల




2 లో



# రాజీవ్ గాంధీ వల్లనే నేను మంత్రి స్థాయికి ఎదిగా

మొదటి పేజీ తరువాయి..



ఎంజీఎం సెంటర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలర్పించారని మంత్రి కొండా సురేఖ కొనియాడారు. దేశంలో పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడన్నారు. కంప్యూటరును దేశానికి పరిచయం చేసిన మహనీయుడన్నారు. టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా, సామాజికంగా తమ నాయకుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ముందుకు తీసుకెళుతున్నమన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు.

### నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న

## జిల్లాలోని 9 షాపుల లైసెన్సులు రద్దు

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఆగస్టు 20 (మేజర్ న్యూస్): జిల్లాలో యూరియా కొరతను అధిగమించేందుకు వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలలో భాగంగా అన్ని మండలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పంపిణీ అవుతున్న యూరియా నిల్వలను పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అన్నారు.జిల్లాలోని ప్రైవేటు డీలర్ల యొక్క ఎరువుల నిలువలు యూరియా అమ్మకాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రైవేటు డీలర్ల ద్వారా వీరి నుండి వచ్చిన యూరియా నిలువలను కూడా వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, సంబంధిత టాస్క్ ఫోర్స్, సిబ్బంది ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీములు ముమ్మరంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న జిల్లాలోని డోర్నకల్ 3, కురవి 2, మరిపెడ 1,చిన్న గూడూరు 1, నెల్లికుదురు 1, మహబూబాబాద్ 1, మొత్తం (9) ఎరువుల దుకాణదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సలార్ తండా లోని ఒక షాప్ ఈశ్వరి ట్రేడర్స్ యజమానులకు షోకాజ్ మెమోలు ఇచ్చినట్లు తెలిపారు.ముఖ్యంగా ప్రైవేటు ఎరువుల డీలర్స్ వారికి వచ్చే యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్లలో ఈపాస్ మిషన్లలో, పొందుపరిచి బిల్లుల రూపంలో రైతులకు ప్రతి భస్త అందించాలని, ఆదేశిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు డీలర్లను వారి లైసెన్సులను రద్దు చేస్తామని అలాగే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు.

# మేడారం జాతర కు 150 కోట్లు

మొదటి పేజీ తరువాయి..

28 నుండి 31 వరకు మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది. 1998 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను మొట్టమొదటిసారిగా రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో శాఖల వారీగా నిధుల వివరాలను పొందుపరిచింది. వీటిలో పంచాయతీరాజ్ విభాగానికి 51 కోట్ల 30 లక్షలు, రోడ్లు భవనాల శాఖకు 9 కోట్ల 95 లక్షలు, ఇరిగేషన్ శాఖకు 5 కోట్ల 90 లక్షలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8 కోట్ల 57 లక్షలు, శానిటేషన్ గాను 15 కోట్ల 15 లక్షలు, జిల్లా పంచాయతీ అధికారి ములుగు 11 కోట్ల 62 లక్షలు, అగ్నిమాపక శాఖకు 30 లక్షలు, మత్స్య శాఖకు 23 లక్షలు, వెటర్నరీ అనిమల్ హస్బెండరీ శాఖకు 30 లక్షలు, పిఓ ఐటిడిఏ ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు రెండు కోట్ల 50 లక్షలు, సమాచార పౌర సంబంధాల శాఖకు 57 కోట్ల 85 లక్షలు, వైద్య ఆరోగ్యశాఖకు కోటి ఏడు లక్షలు, పోలీస్ శాఖకు 14 కోట్ల 50 లక్షలు, అటవీ శాఖకు 50 లక్షలు, ఐసిడిఎస్ శాఖకు 25 లక్షలు, రెవెన్యూ శాఖకు 14 కోట్ల 38 లక్షలు, దేవాదాయ శాఖకు కోటి 75 లక్షలు, ఆప్కారి శాఖకు 25 లక్షలు, పర్యాటక శాఖకు 90 లక్షలు, విద్యుత్ శాఖకు 5కోట్లు, ఆర్టిసి కి 500 కోట్లు మొత్తం 150 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొంది. మేడారం జాతర





నిర్వహణకు నిధులు ముందుగానే విడుదల చేయడం పట్ల పనులలో నాణ్యత పెంపొందించాలని, అవినీతికి చెక్ పెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ప్రభుత్వం ముందస్తు నిధులు విడుదల విడుదల చేయడంలో మంత్రి సీతక్క కృషి ప్రశంసనీయం.



## యూరియా బస్తా కోసం రైతన్న కుస్తీ

### ఎరువుల కోసం రైతన్న ఎదురుచూపులు పడిగాపులు

### ఒక బస్తా ఇవ్వండి సార్... అంటూ పిఏసిఎస్ సిబ్బంది

### కాళ్లు పట్టుకున్న రైతులు

### పోలీసుల బందోబస్తులో ఎరువుల పంపిణీ

తొర్రూర్ ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య) : యూరియా బస్తా కోసం రైతన్న కుస్తీవానాకాలం పంటల కోసం అత్యవసరమైన యూ రియా ఎరువు కోసం రైతులు తొర్రూరులో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం తెల్లవారుజామునే అమ్మపురం రోడ్డులోని పిఎసిఎస్ భవనం ఎదుట రైతులు క్యూ కట్టారు. గంటల తరబడి ఎదురు చూసినా... ఒక్కో బస్తా కూడా దొరకని పరిస్థితి. రెండు బస్తాలు యూరియా తీసుకోవాలంటే నానో లింక్ తప్పనిసరి అని పెట్టిన నిబంధన రైతుల ఆగ్రహానికి కారణమైంది .యూరియా కోసం మొరపెట్టుకొని మూకరిల్లిన రైతుఒక బస్తా ఎరువు ఇవ్వని అంటూ పిఎసిఎస్ అధికారులకు రైతులు మొ రపెట్టుకొని మోకరిల్లుతున్నారు.మనసు పెట్టి పంట పండించే రైతు... ఎరువు కోసం ఇంత అవమానం పడాలా..? అంటూ అక్కడున్న వారు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో యూరియా అందించకపోవడం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణంకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని రైతులు మండిపడుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు రైతులు గంటల తరబడి నిలబడి పడిగాపులు కాస్తే రెండు సంచులు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగతా అవసరాలు ఎక్కడి నుంచి తీర్చుకోవాలి..? అని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుమూలంగా రైతులపై ఇంతటి దౌర్జన్యం జరుగుతోందని ఆరోపించారు.ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం సరిపడా యూరియా నిల్వలు చేయకపోవడమే ఈ గందరగోళానికి కారణమని రైతులు విరుచుకుపడ్డారు. పోలీసుల బందోబస్తులో ఎరువులు పంచడం రైతులకు మరింత అవమానం కలిగించిందని స్థానికులు మండిపడ్డారు.



## పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు చెల్లించకుంటే వాహనం సీజ్

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 20 మేజర్ న్యూస్: వ్యక్తిగత వాహనాలపై పెండింగ్లో ఉన్న ట్రాఫిక్ చలాన్లు వాహనదారులు చెల్లించని పక్షంలో వాహనాన్ని సీజ్ చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ వాహనదారులను హెచ్చరించారు. ఈ పెండింగ్ చలాన్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ కొరడా ఝూలిపిస్తూ ఓ ప్రకటన చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోజు, రోజుకి పెరిగిపోతున్న వాహనాల సంఖ్యతో పాటు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికమవడంతో పోలీసులు తీసుకుంటున్న చర్యలను అతిక్రమించి వాహనదారులు వాహనాలను నడుపుతున్నారని తెలిపారు. విధించిన ట్రాఫిక్ జరిమానాలను సైతం వాహనదారులు సకాలంలో జరిమానాలను చెల్లించకుండా అలసత్వం వహించడం ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,27,194 వాహనలపై మొత్తం 11 లక్షల 71 వేల 94 రూపాయల చలాన్లు పెండింగ్ లో ఉండగా మొత్తం సూమారు 33 కోట్ల 28 లక్షల రూపాయలు వాహనదారులు చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఇందులో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో 3,35,450 చలాన్లు, కాజీపేట ట్రాఫిక్ పరిధిలో 3,60,423, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 2,73,770 చలాన్లు పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. మిగితా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం2,01,451 చలాన్లు పెండింగ్ ఉన్నాయని, ప్రసుత్తం జరిమానా లు చెల్లించని వాహనాల సంబంధించిన పూర్తి వివరాలు పోలీస్ కంప్యూటర్ డాటా బెస్లో నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పెండిరగ్ ట్రాఫిక్ చలాన్లను క్లియర్ చేసేందుకుగాను ఇకపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక తనీఖీలు నిర్వహించడం జరుగుతుందని, పోలీసుల తనిఖీ సమయాల్లో పెండింగ్ లో ఉన్న ట్రాఫిక్ చలాన్లను వాహనదారులు జమచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇకపై ఎవరైన పెండి ంగ్ చలాన్లు చెల్లించకుండా రోడ్లపైకి వస్తే ప్రస్తుతం నగరంలో అన్ని కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లెట్ రికగ్నిషన్ కెమెరాల అధారంగా వాహనదారుడు ప్రయా ణించే మార్గంలోని పోలీస్ ట్యాబ్లకు సమచారం వెళ్ళడం ద్వారా పోలీసులు మీ వాహనాలను రొడ్డుపై నిలిపివేసి జరిమానాలు క్లియర్ చేయడం జరుగుతుందని లేని పక్షంలో వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరిలించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు తమ వాహనాలపై ఉన్న ట్రాఫిక్ జరిమానాలను త్వరితగతంగా చెల్లించాలని పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 20, మేజర్ న్యూస్: జనగామ సూర్యపేట జాతీయ రహదారిలోని వడ్డిచర్ల గ్రామ శివారులో బుల్లోరా వాహనం కల్వర్టును ఢీకొట్టడంతో భార్యా భర్తలు మృతి చెందగా వారి కుమారుడు, కూతురు ప్రాణాలతో బయటపడ్డ సంఘటన జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఏపీలోని నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం, వడ్లపూడి కి చెందిన దడ్డుజూ సురేష్, కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. తన గ్రామం నుండి కరీంనగర్ కు సురేష్(36) అతని భార్య దివ్య, కుమారుడు(9) కూతురు మోక్షనుజ(12) తో కలిసి మహేంద్ర బుల్లోరా వాహనంలో బయలుదేరినట్లు తెలిపారు. భార్య భర్త ముందు సీట్లో కూర్చోగా, కూతురు, కుమారుడు వెనుక సీట్లు కూర్చున్నారని, వడ్డి చర్ల గ్రామంలోని నక్షత్ర ఫంక్షన్ హాల్ కు సమీపంలో అతి వేగంగా వచ్చిన వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టడంతో, బెలూన్లు తెలుసు కున్నప్పటికీ భార్యాభర్తలు అక్కడికక్కడే మృతిచెందగా, ఇద్దరు పిల్లలకు స్వల్ప గాయాలు అయినట్టు తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కన్నవారు కళ్ళముందే చనిపోగా, తమ బాధను ఎవరితో చెప్పుకోవాలో తెలియక చిన్నారు లు బోరుమన్నారు. అమ్మానాన్నలతో ఆనందంగా గడపాల్సిన బాల్యం, చిన్న వయసులోనే తల్లిదండ్రుల ప్రేమకు దూరమయ్యారు. ఈ సంఘటన మనుషుల హృదయాలను కదిలించాయి, ఆ అన్నా చెల్లెలను పోలీసులు అక్కున చేర్చుకొని తల్లిదండ్రులతో పాటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

### సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడు

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### జిల్లా కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



భూపాలపల్లి;సూర్య ప్రతినిధి ఆగస్టు 20 మేజర్ న్యూస్: రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని ప్రపంచదేశాల్లో దేశాన్ని బలమైన దేశంగా చేయడానికి రాజీవ్ చేసిన కృషి వెలకట్టలేనిదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కట్ చేసి వేడుకలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి సమాచార, సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. యువతకు శక్తి ఇచ్చిన నాయకుడిగా రాజీవ్ గాంధీ ఎప్పటికీ అందరికీ గుర్తుండిపోతారన్నారు. రాజీవ్ గాంధీ టెలీకమ్యూనికేషన్, రక్షణ, వాణిజ్య, విమానయాన సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. విద్యావకాశాల సమానత్వం కోసం నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ను తీసుకొచ్చినట్టు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్



కాటారం, ఆగస్టు 20, మేజర్ సూర్య న్యూస్: కాటారం గ్రామపంచాయతీ లోని గంటగూడెం కు చెందిన బౌతు సారమ్మ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ఆమె ఆరోగ్య పరిస్థితి బాగాలేదని పలువురు కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్దన్ కు చెప్పడంతో సారమ్మ స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సారమ్మకు ఆర్థిక సాయం అందజేశారు. తోట జనార్దన్ వెంట గంట శ్రావణ్ ,గంట బాపు,వేములవాడ రాజబాబు, కొండగొర్ల సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జెడి మల్లంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత కుసుమ జగదీష్ జయంతి వేడుకలు



జేడీ మల్లంపల్లి, ఆగస్టు 20( మేజర్ న్యూస్ సూర్య ) ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీష్ జయంతి సందర్భంగా జేడీ మల్లంపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్లంపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాసు మాట్లాడుతు జగదీష్ టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవం నుండి పార్టీ కోసం, తెలంగాణ ఉద్యమంలో ఏవిందంగా కష్ట పడ్డారో కర్యకర్తలకు వివరించారు.జగదీష్ ఈ సమయంలో మనతో లేకపోవటం పార్టీకి తీరని లోటు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి తల్లి తండ్రులు కుసుమ సులోచన- ఆదినారాయణ మల్లంపల్లి టౌన్ అధ్యక్షుడు శ్రీధర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ చంద్ర కుమార్, మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్, దేవ నగర్ మాజీ సర్పంచ్ బోరాల రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు నారోజు హరినాథ్, ములుగు జిల్లా యూత్ అధికార ప్రతినిధి రేణికుంట్ల సురేష్, చిట్టి రెడ్డి శ్రీనివాసరెడ్డి మనోహర్ స్వామి, గణపతి సురేష్ రమేష్ సతీష్ మధు సందీప్ వికాస్ శంకర్ కుమార్ లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ సత్తా చాటాలి

### మాజీ జడ్పీటీసీ - పోలీస్ ధర్మారావ్

గీసుగొండ ఆగస్ట్ 20 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని గీసుగొండ మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు కార్యకర్తలకు సూచించారు.పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గీసుగొండ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో దస్రు తండా,నందనాయక్ తండా,హర్జ తండా,గంగదేవిపల్లి గ్రామలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని,సోషల్ మీడియాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి చల్లా వేణు గోపాల్ రెడ్డి ,సమన్వయ కమిటీ సభ్యులు బోడకుంట్ల ప్రకాష్,అంకతి నాగేశ్వర్ రావు,పుండ్రు జైపాల్ రెడ్డి , ముంత రాజయ్య,,కంబాల కోటి,గుర్రం రఘు,యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్,సోషల్ మీడియా కోర్డినేటర్ జూలూరి లెనిన్,యూత్ నాయకులు ప్రమోద్,మంద రాజేందర్ ,రాజు గ్రామాల అధ్యక్ష కార్యదర్శిలు,యూత్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



## యూరియా కొనుగోలు, ఇతర సమస్యల పరిష్కారానికై.... కలెక్టరెట్‌లో కాల్ సెంటర్ ఏర్పాటు

### 18004253424 టోల్ ఫ్రీ, 0870-2530812

### 9154252936 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో యూరియా కొనుగోలు, ఇతర సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 18004253424 టోల్ ఫ్రీ నెంబర్,0870-2530812 9154252936 ఫోన్ నెంబర్లు జిల్లాలోని ప్రతి ఎరువుల విక్రయ దుకాణాల వద్ద ప్రదర్శించడం జరుగుతుందని, యూరియా కొనుగొలు ప్రక్రియ, ఇతర సమస్యలను పై నంబర్లకు సంప్రదించి పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.



# సరిపడా యూరియా ఉంది

**సమయానికి ఫర్టిలైజర్ షాప్ లు తెరవాలి**

**రైతులను ఇబ్బంది పెట్టొద్దు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



లింగాల ఘనపూర్, ఆగస్టు 20 , మేజర్ న్యూస్ సూర్య: వానాకాలం పంటకు సరిపడ యూరియా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం నెల్లూట్ల, లింగాల ఘనపూర్ మండలంలోని ఆగ్రోస్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ నిలవలను, రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. ఎక్కువ రద్దీ కాకుండా ఉదయాన్నే షాప్ లను తెరవాలన, రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫరా అవుతుందని రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు. ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన, అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు కుట్టు శిక్షణాలో మెలకువలను నేర్చుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఆత్మకూరులో మహిళా కుట్టు శిక్షణా కేంద్రాన్ని సందర్శించి శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడిన జిల్లా కలెక్టర్**

ఆత్మకూరు, ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య: మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు నైపుణ్య శిక్షణ అభివృద్ధి కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, కుట్టుకు సంబంధించిన మెలకువలను శిక్షణ కాలంలో నేర్చుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య ద్వారా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శిం చారు. శిక్షణ కేంద్రం ద్వారా ఎంతమంది శిక్షణ పొందుతున్నారని, కుట్టు శిక్షణలో ఎలాంటి యంత్రాలను వినియోగిస్తున్నారని కలెక్టర్ శిక్షణ పొందుతున్న మహిళలను అడిగారు. దీనిపై మహిళలు స్పందిస్తూ కుట్టు శిక్షణ కేంద్రంలో 45 మంది మహిళలు కుట్టుకు సంబంధించిన మెలకువలను నేర్చుకుంటున్నామని, వివిధ రకాల దుస్తుల కుట్టుకు అధునాతన కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ ద్వారా నేర్చుకుంటున్నట్లు



బదులిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. టెక్స్టైల్ పార్కులో ఉపా. ది అవకాశం వచ్చినా రాకున్నా స్వయం ఉపాధి ద్వారా సొంత కాళ్లపై నిలబడే అవకాశం లభిస్తుందన్నారు. గ్రామాలలో సొంతంగా కుట్టు ను ఏర్పాటు చేసుకుని ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. కుట్టు మిషన్ల కొనుగోలుకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని డిఆర్డిఓ మేన శ్రీనుకు కలెక్టర్ సూచించారు.



### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్

ఆత్మకూరులో పురోగతిలో ఉన్న పలు ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులు, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక, కంకర, సిమెంటు, ఇటుకలు, స్టీల్, తదితర సామగ్రి ఎక్కడ నుండి, ఎంతెంత రేట్లకు తెచ్చుకుంటున్నారని లబ్ధిదారును కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి గురించి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

**గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ**

కాళేశ్వరం,ఆగస్టు 20మేజర్ న్యూస్ సూర్య:వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసునట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సి డబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు



చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అత్యవసర సేవలకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఏదైనా అత్యవసర పరిస్థితిలో పోలీస్ కంట్రోల్ రూము 100 కు కాల్ చేయాలని తెలిపారు. గోదావరి పరిసరాల్లోకి ప్రజలు వెళ్లకుండా పోలీస్ పటిష్ట నియంత్రణ చేయాలని సూచించారు. ఎగువ ప్రాజెక్టు ల నుండి వరద వస్తున్నందున ఎప్పటికప్పుడు వరద సమాచారం ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.అనంతరం అన్నారం వెళ్ళే రహదారిలో చంద్రుపల్లి వద్ద కాజ్ వే పై నీళ్లు చేరిన ప్రాంతాన్ని పరిశీలించారు. పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఆర్చ్ నిర్మాణం పై నిర్లక్ష్యం తగదు పనుల అలసత్వంపై కలెక్టర్ ఆగ్రహంత్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం కాళేశ్వరంలో గోదావరి ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణంలో అలసత్వం



ప్రదర్శించిన దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం కాళేశ్వరం లో వరద ఉధృతి పరిశీలనకు వచ్చిన కలెక్టర్ ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులను పరిశీలించారు. దేవాదాయ శాఖ ఏ ఈ అశోక్ కు నిర్మాణంలో ఎందుకు జాప్యం జరుగుతుందని సరస్వతి పుష్కరాల సమయం నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుంటే ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయామని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు.పూర్తి చేయాలంటే వర్షాలు వస్తున్నాయని కారణాలు చెప్పడం సరికాదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజల సౌకర్యం దృష్ట్యా నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి, అవసరమైన మరమ్మత్తులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.2

# రైతులకు సరిపడే ఎరువులు అందుబాటులో ఉంచాలి



**పిఏసిఎస్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**

**ఎరువుల పంపిణీ పారదర్శకంగా వ్యవహరించాలి**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



మహాదేవపూర్ ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య:మహాదేవపూర్లోని పిఏసిఎస్ ఎరువుల దుకాణాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణంలో ఎరువుల నిల్వలు, రైతులకు అందజేస్తున్న విధానం, రికార్డులను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడ మోతాదులో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే ఎరువుల పంపిణీలో ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రైతుల అవసరాలను బట్టి తక్షణమే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంత రైతులకే ఇవ్వాలని, బయటి రైతులకు ఇవ్వొద్దని ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టా దారు పాసు పుస్తకాలు లేని రైతులకు ఏ విధంగా ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సాగు విస్తీర్ణాన్ని బట్టి 2 నుండి 3 బస్తాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రయివేటు డీలర్లు యూరియాకు ఇతర ఎరువులు లింకు పెట్టి ఇవ్వొద్దని అలా చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల విక్రయాలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా కొరత ఏర్పడితే ప్రత్యామ్మయ ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ సుప్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలి**

**జిల్లా వ్యాప్తంగా ఎరువుల దుకాణాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన యంత్రాంగం**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



కురవి ఆగస్టు 20,మేజర్ న్యూస్ (సూర్య ): డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం కురవి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను, గోడౌన్ ల లోని ఎరువుల నిల్వలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు. ఎరువుల రైతులతో మాట్లాడారు. ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు. యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవలసిందిగా వ్యాపారస్తులకు సూచించారు. ఆన్లైన్ విధానం ఓపి ఎంఎస్ ద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు. కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే, అధిక ధరలకు విక్రయించిన, అక్రమ నిలువలు చేసిన, శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందనివారు హెచ్చరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి జిల్లాకు కావలసిన డిమాండ్ మేరకు యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్,వ్యవసాయ శాఖ అధికారుల తో కలిసి రైతులకు తెలియజేశారు.కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారులు, విజయనిర్మల, శ్రీనివాస్, సంబందిత మండలాల తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.







దామెరలోని మహిళా కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



దామెర, ఆగస్టు 20, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని దామెర కుట్టు శిక్షణ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా కుట్టు శిక్షణ కేంద్రం ట్రైనర్స్, కుట్టు శిక్షణలో మెలకువలు నేర్చుకుంటున్న మహిళలతో కలెక్టర్ మాట్లాడారు.కుట్టు శిక్షణ కేంద్రం గురించిన వివరాలను నిర్వాహకులు, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంతమంది మహిళలు శిక్షణ పొందారని, కుట్టు శిక్షణలో నైపుణ్యాభివృద్ధిని ఎలా పెంపొందిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణానంతరం ఉపాధి అవకాశాలను గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు శిక్షణలో నైపుణ్య అభివృద్ధిని సాధించాలని మహిళలకు సూచించారు. శిక్షణానంతరం ఉపాధి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. మహిళా కుట్టు శిక్షణ నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సెర్ప్ అడిషనల్ డిఆర్డివో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కల్పన, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల బారులు

**రెండు బస్తాలకే పరిమితం**



నర్సంపేట, ఆగస్టు 20, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట రైతువేదిక వద్ద బుధవారం ఉదయం నుండి యూరియా బస్తాల కోసం రైతులు భారీగా తరలి వచ్చారు. తెల్లవారుజాము నుండే మహిళలు సైతం క్యూలో నిలబడి యూరియా కోసం బారులు తీరారు. ఒక్కో రైతుకు కేవలం రెండు బస్తాల యూరియా మాత్రమే ఇస్తున్నారని, పది ఎకరాల రైతుకు ఇది సరిపోదని రైతులు వాపోయారు. ఈ కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



## ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు, కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



భీమదేవరపల్లి(ఎల్కతుర్తి ), ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య: హనుమ కొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, కేజీబీవీ పాఠశాల, స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను గురించి వైద్యాధికారులను, సిబ్బందిని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అడిగి తెలు సుకున్నారు. ఎల్కతుర్తి లో పురోగతిలో ఉన్న పలువురు లబ్ధిదారు లకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. కేజీబీవీ పాఠశా లను సందర్శించి విద్యా ర్థినులకు వండిన భోజన పదార్థాలను పరిశీలి ంచారు. విద్యార్థినులతో అదనపు కలెక్టర్ మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి తహసీల్దార్ ప్రసాద్ రావు ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రవిబాబు, పలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా



నల్లబెల్లి, ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ ఎదుట బుధవారం ఏజెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ కోశాధికారి ముద్దు రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే అంగీకరించబడిన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ వయోపరిమితి 69 నుండి 85 సంవత్సరాలకు పెంచాలని, జి టి ఐ ఇన్సూరెన్స్ మొత్తం 15 లక్షల నుండి 25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఏజెంట్ల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి హామీ పెన్షన్ అమలు చేయాలని కోరారు . నర్సంపేట బ్రాంచ్ అధ్యక్షులు పెండ్లి రవి, కార్యదర్శి బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రావు, గౌరవ అధ్యక్షులు చంద్రమౌళి, కోశాధికారి ఎండి శుభానద్దీన్, ప్రచార కార్యదర్శి మర్ద గణేష్, రాష్ట్ర నాయకులు వైనాల శంకరయ్య, సాంబరాతి శ్రీనివాస్, డివిజన్ నాయకులు బుర రమేష్, అనంతగిరి స్వామి, కుక్కల వేణు, నర్సంపేట బ్రాంచ్ నాయకులు అల్లి రవి, కందికొండ రవి, గోడిశాల సతీష్ ,కడారి వెంకటేశ్వర్లు ,రమణ చారి ,ఉపేందర్ రెడ్డి, సూరయ్య, కే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమయంతో పని లేకుండా యూరియా కోసం

# పడిగాపుల కాస్తున్న రైతులు

### కోడికూయక ముందేచెప్పులతో క్యూలోమహిళలు

### రైతులతో కలిసిధర్నా చేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత



నెల్లికుదురుఆగస్టు20 మేజర్ న్యూస్(సూర్య): గత పదేళ్ల కాలంలోరైతులు సంతోషంగా పంటలు పండించుకున్నారు ఎన్నడు రోడ్డెక్కలేదని మార్పు కోసం కాంగ్రెస్ని గెలిపిస్తేయూరియా కోసం పడిగా పలుకాస్తూ చంటి పిల్లల తో రోడ్ ఎక్కారు రైతులు అంటూకాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత దూషించారు. బుధవారం మండల కేంద్రం లోని పిఎసిఎస్ ముందు యూరియా బస్తాల కోసం రైతులతో కలిసి బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు రోడ్డుపై బైఠాయించి రెండు గంటల సేపు ధర్నాచే శారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా వరిసాగు చేసేది తెలంగాణ అనిఅలాంటి రాష్ట్రానికి, రైతులకుఇంతటి దుస్తితిని తీసుకు వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.కెసిఆర్ పదేళ్ల పాలనలో ఎన్నడూ యూరియా కోసం రోడ్డెక్కిన దుస్థితి తీసుకు రాలేదని,రైతులకు యూరియా బస్తాలు ఇవ్వలేని ప్రభుత్వంప్రజలను ఎలా పరిపాలిస్తుందని ప్రశ్నించారు.ప్రభుత్వంలో మార్పు వస్తే మరింత అభివృద్ధి చెందుతామని ప్రజలు మార్పులు కోరుకున్నారు గానిఇప్పుడు పశ్చాత్తాపడుతున్నారని అన్నారు.మహిళలు సమయంతో పని లేకుండాచంటి పిల్లల్ని ఎత్తుకొని టిఫిన్ బాక్స్ లతో వచ్చిక్యూలైన్లో పడిగాపులు కాస్తున్నారనిప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులకుతగినన్ని యూరియా బస్తాలు సమకూర్చే విధంగాకృషి చేయాలని,లేనట్లయితేతీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.రైతులకుఅవసరమైన సమయంలో బస్తాలు అందకపో తేపం టలదుపు తప్పిన తర్వాత యూరియా బస్తాలుఇచ్చి ప్రయోజనం ఏముం టుందని అన్నారు. పోలీసులు అధికారులు చొరవతోగంట రెండుగం టలలో యూరియావస్తుందని సర్దిచెప్పడంతో ధర్నా విరమించారు.ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, మం డల ప్రధాన కార్యదర్శి విన్నాకుల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ యాసంరమేష్, మాజీ ఎంపీటీసీల పురం మండల అధ్యక్షులుబత్తినిఅనిల్,మండల యువజన నాయ కులు హెచ్ అశ్విన్. పట్టణ అధ్యక్షులు గొట్టిముక్కులఆదిరెడ్డి, ప్రధాన కార్య దర్శి వరిపెల్లివెంకటేష్,మండల నాయకులుబిక్కు నాయక్, ఆకులజగ్గయ్య ,పులిరామచంద్రు, వీరగానిమల్లేశంగౌడ్ దాసరి ప్రకాష్, కారం ప్రశాంత్, పొన్నం రాము, సలువు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# రామన్నగూడెం వద్ద రెండవ ప్రమాదక హెచ్చరిక జారీ

### అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 20 (మేజర్ న్యూస్): ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తూ ఉండడంతో జిల్లాలోని రామన్నగూడెం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు గోదావరి వరద ఏటూరు నాగారం మండలం రామన్నగూడెం లో 15.83 మీటర్స్ చేరడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేయడం జరిగిందని, ఏలాంటి ముప్పు ఏర్పడిన తక్షణమే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. జిల్లాలోని వెంకటాపురం మండలంలో ఐదు కుటుంబాల వారిని, వాజేడు మండలంలో 15 కుటుంబాల వారిని, కన్నాయి గూడెం మండలంలో 33 కుటుంబాల వారిని, గోవిందరావుపేట మండలంలోని రెండు కుటుంబాల వారిని, ఏటూరునాగారం మండలంలో 50 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో 8 పునరావాస కేంద్రాలలో 75 కుటుంబాలకు చెందిన 216 మందిని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఇప్పటికే ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని వారితోపాటు జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు పలు సూచనలు చేశారు. వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నది తీర ప్రాంతాలకు వెళ్లరాదని తెలిపారు. వరద నీటిలో వాహన ప్రయాణాలు చేయరాదన్నారు. పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా ఉంచాలని తెలిపారు. అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు. గోదావరి పరిసర ప్రాంతాలలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800425 7109 కు కాల్ చేయవచ్చని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# గోదావరి ఉగ్రరూపం



### ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద

### గంట గంటకు పెరుగుతున్న గోదావరి ప్రవాహం

### గోదావరి తీర ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి..

రాత్రి 9గంటల సమయంలో 80.60మీటర్లుగా నమోదు అయిన గోదావరి బుధవారం సాయంత్రం 6గంటల వరకు 84.45 మీటర్లుగా పెరగడంతో జిల్లా అధికార యంత్రాంగం స్థానిక అధికారులను అలెర్ట్ చేశారు. పైన ఉన్న ఎల్లంపల్లి , మేడిగడ్డ బ్యారేజ్ మరియు ఇంద్రావతి నదుల నుంచి 10లక్షల





72వేల 610 క్యూ స్సె క్కుల నీరు వచ్చి చేరుతుంది. బ్యారేజ్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీ గాను పూర్తి స్థాయిలో వరద ఉండటం తో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన నీటిని వచ్చినట్లు 59 గేట్లను ఎత్తి కిందకి వదులుతున్నట్లు నీటిపారుదల శాఖ డీఈ శరత్ తెలిపారు.దేవాదుల పంప్ హౌస్ వద్ద గోదావరి నీటిమట్టం 86.70 మీటర్లు ఉన్నట్టు అధికారులు తెలిపారు.మండలంలోని పలు గ్రామాలకు గోదావరి బ్యాక్ వాటర్ వచ్చే అవకాశం ఉండటంతో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుట్టల గంగారం గ్రామం వద్ద అడవిలో రోడ్డు పైకి గోదావరి బ్యాక్ వాటర్ రావడం రవాణా వ్యవస్థ స్తంభించిది.



# జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు




### యూరియా సక్రమ పంపిణీకి

### ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, యూరియా సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదజిల్లా అధికారులు, వ్యవసాయ అధికారులు, ఎరువుల కంపెనీల ప్రతినిధులు, డీలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియాను జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కు అవసరం మేరకు కేటాయించడం జరిగిందన్నారు. యూరియా సక్రమంగా పంపిణీలో వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో సక్రమ పంపిణీ జరిగేలా చూడాలని, పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసు కోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉన్న యూరియా నిల్వలను నిజాయితీగా అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు అనవసరంగా యూరియాను నిల్వ ఉంచుకో వద్దని అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాల వద్ద ఎక్కువ మంది రైతులు గుమ్మి గుడి ఉండకుండా ప్రణాళిక బద్ధంగా ప్రతిరోజు ప్రతి మండలంలో 3 గ్రామాల రైతులకు యూరియా అందించేలా ముందస్తుగా టోకెన్లు అందజేసి, యూరియా పంపిణీ



సమయంలో రైతులకు పంటల ఆరోగ్య దీపిక కార్డులలో పంపిణీ చేసిన యూరియా వివరాలు నమోదు చేయాలన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల వద్ద ఎక్కువమంది రైతులు వస్తున్న నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ద్వారా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.యూరియాకు బదులు నానో యూరియా యొక్క ప్రాముఖ్యతను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అందుకుగాను వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, జిల్లాలోని 650 డీలర్ల వద్ద నానో యూరియా అందుబాటులో ఉంచుకుంటూ రైతులకు అవగాహన కల్పిస్తూ వినియోగించేలా ప్రోత్సహించాలన్నా రు. ప్రగతిశీల రైతులకు నానో యూరియా లాభాల గురించి వివరిస్తూ వారి ద్వారా సామాన్య రైతులలో నానో యూరియా వాడకం పై చైతన్యం కల్పించాలన్నారు.యూరియా సక్రమ సరఫరా లో భాగంగా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ము ఖ్యంగా యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమై న చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిపిఓ కల్పన, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వివిధఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగై న వైద్య సేవలు అందించాలి

### పారాసిటమల్ మందు అధికంగా ఉండడంపై వైద్య సిబ్బందిపై ఆగ్రహం

### ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద





గీసుగొండ ఆగస్ట్ 20 మేజర్ న్యూస్ (సూర్య): ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పేర్కొన్నారు. మండ లంలోని కీర్తిన గర్ ప్రాథమిక ఆరో గ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.పీహెచ్సీలోని రక్త పరీక్షల గది,మందులు అందజేసే గది,ఇన్ పేషెంట్ వార్డ్,బెడ్స్, టాయిలెట్స్,వాక్సినేషన్ ను పరిశీలించారు.ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో మందుల స్టోర్ రూమ్ లో స్టాక్ వివరాలను తనిఖీ చేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు.పారాసెటమాల్ మందు అధికంగా ఉండడం పై ఫార్మసీ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అవసరం మేరకే మందుల ఇండెంట్ తెప్పియాలన్నారు.ప్రతి మందు ఈ ఔషధం ప్రకారమే రోగులకు అందించాలన్నారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి మరింతగా పరిశుభ్రంగా ఉంచాలని, స్క్రాప్ ను వెంటనే తొలగించుటకు చేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించాలని తద్వారా ప్రజల్లో ప్రజా వైద్య సేవలపై నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని సూచించారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్, మెడికల్ ఆఫీసర్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకోవాలి




### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలను

### ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

వరంగల్, ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య: ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకొని విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ నగరంలోని సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల ఎఫ్ ఆర్ సి హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషల పఠన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి, విద్యార్థులు సక్రమంగా చదవకపోవడంపై సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోధన పద్ధతులను మార్చుకోవాలని, అందుకుగాను ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో వసతులు, విద్యార్థుల ఆహార మెను, వంటగదిని పరిశీలించారు. రోజువారి మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల నుండి భోజనం నాణ్యత పై ఫీడ్బ్యాక్ తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అందరూ విద్యార్థులు యూనిఫామ్ ధరించి పాఠశాలకు వచ్చేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. అధికారులచే నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదైనా లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న రెండు గదుల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని డీఈఓ ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# రసాయన ఎరువులకు ధీటుగా నానో యూరియా తో ప్రయోజనాలు



### నానో తో పర్యావరణ పరిరక్షణ... పోషక విలువల సామర్థ్యం ఎక్కువ

### నేలకు, పంట కు మేలు... రైతుల్లో చైతన్యం రావాలి

### యూరియా సరఫరా సాఫీగా సాగాలి

### ఆయిల్ పామ్ సాగు పెరగాలి

### మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను కూడా పండించాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 20 మేజర్ న్యూస్ : నానో యూరియా తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం కొరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులకు నానో టెక్నాలజీ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంప్రదాయ యూరియా వాడటం వల్ల పర్యావరణ కాలుష్యం,భూగర్భ జల వనరులకు ఇబ్బంది కలగడమే కాకుండా , నేలకు కూడా చాలా నష్టం కలుగు తుందన్నారు. నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువు అని దీనిని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని , పంట దిగుబడిని పెంచడంలో సహాయ పడుతుందన్నారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల ఇది మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందని తెలిపారు.అధిక దిగుబడి తో పాటు మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను పండించడానికి నానో యూరియా సహాయ పడుతుందన్నారు. నానో యూరియా ద్రవ రూపంలో ఉండటం వల్ల, రవాణా, నిల్వ చేయడం సులభతరమన్నారు .క్షేత్ర స్థాయిలో రైతుల తో సమావేశం ఏర్పరచి నానో యూరియా వాడకం పైన విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని, పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతేనని అధికారులు రైతులకు వివరించాలని పేర్కొన్నారు. పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు ధీటుగా నానో ఎరువులు పనిచేస్తాయని తెలిపారు. సంప్రదాయ యూరియా నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలై పర్యావరణానికి హాని చేస్తుందని, రసాయన యూరియా అధిక వాడకం వల్ల పొటాష్, పాస్ఫరస్ లభ్యతను తగ్గిస్తుందని తెలిపారు. నత్రజనిని వేగంగా విడుదల చేసే సంప్రదాయ యూరియా కంటే నానో యూరియా బెటర్ అని కలెక్టర్ పేర్కొన్నారు. సారవంతమైన నేలను కాపాడుకోడానికి నానో ఎరువుల వాడకం మంచిదని, నానో సాంకేతికపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు మిల్లెట్స్,వేరుశనగ, పెసర, శనగ, నువ్వులు, అల్లం తదితర పంటలకు మార్కెట్లో మంచి గిరాకీ కలిగి ఉన్నాయన్నారు.పండ్ల తోటలు, కూరగాయల సాగు కూడా ఎంతో లాభాదయాకమని, అలాగే వాణిజ్య పంటల పైన రైతుల దృష్టి మళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు క్లస్టర్ లెవల్ లో సమావేశాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి శ్రీధర్ , ఏ డి ఏ లు, మండల వ్యవసాయ అధికారులు, ఏ ఈ ఓ లు, కొరమండల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు



# యూరియా విక్రయాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

### విక్రయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 20 మేజర్ న్యూస్: యూరియా సరఫరాపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం యూరియా సరఫరాపై క్యాంపు కార్యాలయం నుండివ్యవసాయ, సహకార, సహకార సంఘాల సీఈఓలు, మార్క్ ఫెడ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటలకు అవసరమైన యూరియా రైతులకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రైతులు వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసుల పంటలు ఒకేసారి సాగు చేయడం వల్ల యూరియా వినియోగం పెరిగినట్లు తెలిపారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించి రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రైవేటు డీలర్లు యూరియా కొనుగోలుకు ఇతర యూరియా తీసుకోవాలని లింకు పెట్టొద్దని పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రతి రోజు ఎరువుల స్టాకు వివరాలు ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, అవసరాన్ని బట్టి నిల్వలున్న చోట నుండి తీసుకుని కొరత రాకుండా చూడాలని తెలిపారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని తనిఖీ చేయాలని, మన జిల్లా నుండి బయటికి ఎరువులు వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, సహకార అధికారి వాలియానాయక్, మార్క్ ఫెడ్ డిఎం, సహకార సంఘాల సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల నిర్మూలన కార్యక్రమం



వెంకటాపురంనూగూరు ఆగస్టు 20 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ప్రపంచ దోమల నిర్మూలన కార్యక్రమం ఈ కార్యక్రమానికి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల చిరుతపల్లి ఒకటి గ్రామం వెంకటాపురం మండలం కోరం క్రాంతి కుమార్ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఐ టి డి ఏ.ఏటూరు నాగారం సందర్శించటం జరిగిందివిద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి పొడి బట్టలు భోజనం తినేముందు సబ్బుతో చేతులు కడుక్కోవాలి వ్యక్తిగత పారిశుభ్రత దించాలని దోమలు కుట్టకుండా ఒంటినిండా దుస్తులు ధరించాలనిపిల్లలకు దోమల వలన కలిగే జ్వరా లా గురించి వారికి విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వర్తించి రక్తపూత సేకరణ మలేరియా నిర్ధారణ పరీక్షలు ఆర్డిటి నెగిటివ్గాఅధికారి నిర్ధారణ చేశారు వర్షాకాలంలో విద్యార్థులు కాచి చల్లార్చి నీళ్లు తాగాలని తెలియపరచడం జరిగింది.





# ఘనంగా కుసుమ జగదీష్ జయంతి వేడుకలు

ఏటూరునాగారం. ఆగష్టు 20 మేజర్ న్యూస్ సూర్య: దివంగత నేత ఏటూరునాగారం మాజీ జడ్పిటిసి తొలి ములుగు జిల్లా జడ్పీచైర్ పర్సన్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు స్వర్గీయ కుసుమ.జగదీశ్వర్ 49వ, జయంతి వేడుకను ఏటూరునాగారం బి ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ మరియు పట్టణ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉ,11-00 గం,లకు బస్టాండ్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు ,కుసుమ. జగదీశ్వర్ జయంతి వేడుక ముఖ్య అతిథులుగా బి.ఆర్.ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి హాజరై కేక్ కట్ చేసి జగదీష్ కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ పట్టణ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఖాజాపాషా, కన్నాయిగూడెం మండల కమిటీ అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య,పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కూనూరు.అశోక్ గౌడ్,సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, మూతి. కృష్ణమూర్తి, సప్పిడి రామ నరసయ్య, అంతటి.నాగరాజు, అల్లి శ్రీనివాస్,కుమ్మరి. చంద్రబాబు, కర్ర రవీందర్ కావిరి చిన్నికృష్ణ,ఈసం రామ్మూర్తి,మాదరి రామయ్య, పళ్ళ రఘు,తూరం పద్మ,బండి లక్ష్మి,గోగు ముత్తమ్మ,వావిలాల రాంబాబు,అజ్మత్ ఖాన్, జాడి.భోజరావు, ఎండి.ఖలీల్, కొండాయి చిన్ని, మాదరి.చంద్రమౌళి,తాళ్ళ పెల్లి.కుమార్,పెంచికల లక్ష్మీనారా యణ,కొండ గొర్ల తిరుపతి,షాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మాదరి రాంబాబు, శంకరాజు పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆత్కూరి.రాంబాబు,బట్ట.కొమరన్న, బూర.వెంకన్న దీపాక .శ్రీరాములు, కోడం.



బిక్షపతి,వావిలాల.రామ నరసయ్య, నక్కల రమేష్,జిట్టా ఈశ్వర్,చిప్ప. నాగరాజు, గండేపల్లి నరసయ్య,పాగిడి మల్లయ్య, చిక్క.అశోక్,ఎంపెల్లి .రాజు ,నాగసాగర్,గడ్డం బిక్షపతి,మాదరి రాజు,పంజాల.ముని ప్రసాద్, కుక్కల.బాబు, బిక్షపతి మరియు తదితరులు జగదీశ్ అన్న అభిమానులు పాల్గొన్నారు.





## మణిదీప్ ను సన్మానించిన గౌడ సంఘం నేతలు



భూపాలపల్లి టౌన్ ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య:కృష్ణ కాలనీలో నివాసం ఉంటున్న కేటీకే ఓసి 2 లో జిపి ఆపరేటర్ గా పనిచేస్తున్న బుర్ర రాజయ్య గౌడ్ సింగరేణి కార్మికుని కుమారుడు బుర్ర మణిదీప్ గౌడ్ బిట్స్ పిలాని పీహెచ్ ఢి పరిశోధకుడు చేసిన హోలిన్ ప్రోటీన్ పరిశోధన అంతర్జాతీయ శాస్త్రీయ పత్రిక ఎఫ్ ఈ బి ఎస్ లెటర్స్ కవర్ ఆర్టికల్గా ఎంపికైన సందర్భంగా జిల్లా గౌడ సంఘ నేతలు మణిధీప్ ను ఘనంగా సన్మానించారు. ఈ అధ్యయనం ద్వారా వైరస్లు బాక్టీరియాలను ఎలా విచ్ఛిన్నం చేసి కొత్త వైరస్ కణాలను విడుదల చేస్తాయో అర్థం చేసుకోవడానికి కొత్త మార్గాలు తెరుచుకున్నాయని బుర్ర మణిదీప్ గౌడ్ ప్రతిభను గుర్తించి సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, పనుగంటి హారిక శ్రీనివాస్ గౌడ్ మాజీ కౌన్సిలర్, శ్రీపతి సదానందం గౌడ్ బల్కర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, శ్రీపతి చంద్రమౌళి గౌడ్, గడ్డం సదానందం గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, పంజాల శ్రీధర్ గౌడ్, గండి చిరంజీవి గౌడ్, పెరుమాండ్ల రేవంత్ గౌడ్,శ్రీపతి కార్తీక్ గౌడ్ లు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

**మండపాల వద్ద డీజే లు నిషేధం**

**చవితి నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యత**

**నిబంధనలు కచ్చితంగా పాటించాలి**

**గీసుగొండ సీఐ - ఏ.మహేందర్**



గీసుగొండ ఆగస్ట్ 20 మేజర్ న్యూస్ (సూర్య): గణేష్ మండపాల నిర్వహణకు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని గీసుగొండ సీఐ ఏ.మహేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 27 నుండి జరిగే గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పని సరిగా అనుమతులు పొందిన తర్వాతనే మండపాలు ఏర్పాటు చేయాలని సూచించారు.మండపాల వద్ద రాత్రి పూట నిర్వహణ కమిటీ ప్రతినిధులు కాపలా ఉండాలని,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన ను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలని,గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవిస్తే ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలని,మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,డీజే పాటలు పెట్టడం పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు.రాత్రి 10 గంటల వరకే స్పీకర్లు వినియోగించాలని,పోలీసు తనిఖీలకు సహకరించాలని,పాయింట్ బుక్ ఏర్పటు చేసుకోవాలన్నారు.మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100/112 కి గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులను నమ్మకూడదని,ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100/112కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# అస్తవ్యస్తంగా గ్రామాలు

# అవస్థలు పడుతున్న ప్రజలు



### ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజల ఇబ్బందులు

### చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ బురదమయం

### స్థానిక ఎన్నికలు జరిపించాలని కోరుతున్న ప్రజలు



జఫర్ గడ్, ఆగస్ట్ 20 మేజర్ న్యూస్ సూర్య: అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా చిన్నపాటి వర్షానికి మండల కేంద్రంలోని రోడ్లన్నీ బురదమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్ కేటాయించారు. ఆ ట్రాక్టర్తో ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చేసేవారు. కానీ ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండడంతో కనీసం చెత్త ట్రాక్టర్లు నడిపించే పరిస్థితి లేదు. గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం.. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు అవస్థలు అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్ కేటాయించారు. ఆ ట్రాక్టర్తో ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చేసేవారు. కానీ ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండడంతో కనీసం చెత్త ట్రాక్టర్లు నడిపించే పరిస్థితి లేదు. వీధుల నిండా చెత్త పేరుకుపోయి గ్రామాలు అపరిశుభ్రంగా మారిపోయాయి. పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాల్సిన మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమకేమీ పట్టనట్లుగావ్యవరిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలోని చాలా గ్రామాల్లో చెత్త ట్రాక్టర్లు డీజిల్ లేక నడిపించడం లేదని విమర్శలు వస్తున్నాయి. అయితే పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వలన పంచాయతీ కార్యదర్శులు ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. గ్రామాలు దేశానికే పట్టుకొమ్మలని, గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రతతో అభివృద్ధి పథంలో నడిస్తే దేశం అభివృద్ధి చెందుతుందని గత ప్రభుత్వం గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతి గ్రామంలో ఇంటింటి నుంచి చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను కేటాయించింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో చెత్త సేకరణ నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ ఉందని, ఆర్థిక భారం ఎక్కువైందని గ్రామ పంచాయతీలకు నిధులు రావడం లేదు. దాంతో గ్రామాలలో ఎలాంటి పనులు జరగడం లేదు. మురికి కాలువలు శుభ్రం చేయడం, దోమలు ఈగల నివారణకు మందును పిచికారి చేయడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం, మంచినీటి సమస్య ఇలా ఏ ఒక్క పని కూడా సక్రమంగా కొనసాగడం లేదు. వాటితోపాటు చెత్త సేకరణ కూడా ఆగిపోవడంతో ట్రాక్టర్లు మూలన పడ్డాయి. గత ఎనిమిది నెలల నుంచి గ్రామంలో ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల అధికారులు స్పందించి గ్రామంలో చెత్త సేకరణ కోసం యధావిధిగా ట్రాక్టర్ నడపాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక ఎన్నికలు త్వరితగతన జరిపించాలి. గ్రామాలలో స్థానిక పాలన వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తమ వార్డుల్లో కనీసం రోడ్లపై చెత్తను తొలగించాలన్న ఎవరికి చెప్పుకోవాలని తెలియని పరిస్థితి ఉందని ప్రజలుత్వరితగతన ఎన్నికలు జరిపించి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బాధిత కుటుంబానికి

# ఎమ్మెల్యే పరామర్శ



రాయపర్తి, ఆగస్టు 20(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంట ప్రభాకర్ తల్లి కుంట బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బుధవారం బుచ్చమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ,ఆకుల సురేందర్ రావు,యూత్ అధ్యక్షుడు బోమ్మెర కళ్యాణ్, ముద్రబోయిన వెంకన్న, చెవ్వ కాశీనాథం, ఎస్.కె రఫీక్,రామా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను

## పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



నడికుడ ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య: నడికూడ మండలంలోని చౌటుపర్తి,నడికూడ,కౌకొండ గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన ఎలుగటి రవీందర్ రెడ్డి,దుప్పటి మరియమ్మ, బురం పెద్ద మల్లయ్య,గోల్కొండ శాంతమ్మ,దంచనాల కమలాకర్ కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డేంజర్ జోన్ నుండి

## సురక్షిత ప్రాంతాలకు తరలించండి

### సీఎం క్యాంప్ ఆఫీసుకు భూనిర్వాసితుల పోస్ట్ కారడ్స్



మల్హర్, ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య : తాడిచెర్ల ఓసిపి బ్లాక్ 1 కు 500 మీటర్ల డేంజర్ జోన్ లో గత ఎనిమిది సంవత్సరాల నుండి నివసిస్తు పొల్యూషన్ అయిన గాలి పీలుస్తూ జీవిస్తున్నామని తమ గృహాలు సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు త్వరగతిన చర్యలు తీసుకోవాలని తాడిచర్ల, కాపురం గ్రామాల జెన్కో భూనిర్వసిత హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి ఆధ్వర్యంలో బుధవారం భూ నిర్వాసితులు పోస్ట్ కార్డుల కార్యక్రమాన్ని చేపట్టారు. 2వేల పోస్ట్ కార్డులను సిఎంఓ కార్యాలయానికి పోస్టు చేశారు. ఈ సందర్భంగా కేసారపు రవి మాట్లాడుతూ తమ గృహాల సేకరణకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న డేంజర్ జోన్ లోని ఇండ్ల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉందని తెలిపారు. 8 సంవత్సరాల నుండి బ్లాస్టింగ్ వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమ ఇండ్లను సేకరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇందారపు సరీన్, ఇందారపు సమ్మయ్య, మంతెన సమ్మయ్య, ఇందారపు సారయ్య , ఇందారపు ప్రవీణ్, ఇందారపు బృందం, ఇందారపు ప్రమీల, తుంగపల్లి లక్ష్మి, ఇందారపు స్వరూప, బందెల శ్రీను, ఇందారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలను నివారించడానికే కల్లుగీత కార్మికుల కు కాటమయ్య కిట్లు

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి, ఆగస్టు 20(మేజర్ న్యూస్ సూర్య):కల్లు గీత కార్మికులకు జరిగే ప్రమాదాలను నివారించడానికే రాష్ట్రప్రభుత్వం కాటమయ్య భద్రత కిట్ల ను అందజేయడం జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల యశస్విని రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కల్లుగీత కార్మికులకు బుధవారం కాటమయ్య రక్షణ కిట్స్ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అన్ని కుల వృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు.కల్లుగీత కార్మికుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాటు చేసిందని,గీత కార్మికులు తాటి చెట్టు పై నుండి పడి ప్రమాదాలకు గురి కాకుండా తమ ప్రాణాలను కాపాడుకునేందుకు కాటమయ్య భద్రత కిట్లను ఉపయోగించుకోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన అభివృద్ధి శాఖ అధికారులు రవీందర్ రెడ్డి శంకరయ్య, ఎక్సైజ్ సీఐ స్వరూప, కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు బాలిని వెంకటమల్లు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వీరస్వామి, మండల అధ్యక్షుడు పులి సోమయ్య, గౌరవ అధ్యక్షుడు సదానందం, ప్రధాన కార్యదర్శి పెద్దగోని సంపత్, టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఇళ్లు దగ్ధం

## రూ 5 లక్షల ఆస్తి నష్టం

## ఆదుకోవాలని వేడుకోలు



మల్హర్, ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య : ప్రమాదవశాత్తు అర్ధరాత్రి మంటలు చెలరేగి ఓ ఇళ్లు దగ్ధమైన సంఘటన మండల కేంద్రమైన తాడిచర్ల లో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన అయిత శ్రీనాథ్ కిరాణాదు కాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన కుటుంబ సభ్యులు మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే మంటల్లో దుకాణా సరుకులు, నగదు, ఓ ద్విచక్ర వాహనం, టివి కాలిపోయి రూ 5లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ కె రవి కుమార్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ మహేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు.





# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

## పాఠశాలలు, సబ్ సెంటర్లు,పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాస్

మల్హర్, ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనం అందించాలని ఎంపిడిఓ ఎన్. శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని మల్లారం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న జెడ్పీహెచ్ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలల్లో మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం మల్లారం హెల్త్ సబ్ సెంటర్ ను పరిశీలించి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పంచాయతీ పరిధిలో నిరంతరం శానిటేషన్ జరిగేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి చెలకల రాజు యాదవ్ ను ఆదేశించారు. వాటర్ ట్యాంకుల పరిసరాలు పరిశీలించి నిరంతరం శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ జె. శ్రీకాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# ఐటిఐ దరఖాస్తులకు ఆహ్వానం

## భూపాలపల్లి ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జూమ్లా నాయక్

మల్హర్, ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ ఐటీఐ, ఏటిసి లో, మరియు ప్రైవేట్ ఐటిఐల నందు 3వ విడత ప్రవేశాలకు తక్షణ అడ్మిషన్లకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భూపాలపల్లి ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్స్ జూమ్లా నాయక్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 2025 సెషన్ కొరకు ఎన్. సివిటి ప్యాట్రన్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్ లలో మూడో విడతలో అడ్మిషన్లకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్లైన్ https:/iti.telangana.gov.in వెబ్సైట్ ద్వారా ఆగస్టు 28 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలి



## వినుకొల్లు చక్రవర్తి ఏటూరునాగారం మండల అధ్యక్షులు

ఏటూరునాగారం. ఆగస్టు 20.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలోని గోగుపల్లి గ్రామంలోబుధవారం రోజున కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎలుక పెల్లి శ్రీను ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు జీడి వాగు పొంగి శివాపురం గోవిపెల్లి పొలాల మీదుగా ప్రవహించడం వల్ల అక్కడ ఉన్నటువంటి50 నుంచి 60 ఎకరాలు కొట్టుకపోయి ఇసుక మేటలు వేసి ఎడారి చందంగా పొలాలు మారడం జరిగినది ఈ నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు 50000 వేల నష్ట పరిహారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలి లేని పక్షాన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులకు నష్టపరిహారం ఇచ్చేంతవరకు రైతుల పక్షాన పోరాడుతాం మని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం మండల ప్రధాన



కార్యదర్శి కందడి ఎలేందర్ మండల ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి మండల కార్యదర్శులు నరాల రవి, ఎట్టి లక్ష్మయ్య, అకిరానందన్ యాసం నాగయ్య, సుంకరి భూపాల్,కనుకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి



వెంకటాపురంనూగూరు ఆగస్టు 20 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో మాజీ భారత ప్రధాని మన ప్రియతమా నేత భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి కేక్ కట్ చేసి ఘన వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ పి ఎ సి ఎస్ చైర్మన్ చిడం మోహనరావు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి బ్లాక్ అద్యక్షులు చిడం శివ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీన్ కిసాన్ సెల్ అధ్యక్షులు కళాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ బాలసాని వేణు సీతాదేవి చిట్టెం వాసు యువ నాయకులు రవి విజయ్ కిరణ్ నాగేశ్వరావు శ్రీను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

## ములుగు డి.ఎస్.పి రవీందర్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 20 (మేజర్ న్యూస్)గణేష్ నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ములుగు మండలం, పట్టణ ప్రాంతంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ములుగు డిఎస్పి ఎన్ రవీందర్ సుచించారు. బుధవారం ములుగు పీస్ కమిటీలోని సభ్యులైన వివిధ మతస్తులకు ములుగు డిఎస్పి కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ములుగు డిఎస్పి ఎన్. రవీందర్ మాట్లాడుతూ ఎలాంటి వివాదాలు లేకుండా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి డీజే లకు అనుమతి లేదని, గణేష్ మండపాల వద్ద తప్పకుండ ఉత్సవ కమిటీ సభ్యులు ఉండాలని, మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,





మండపాల వద్ద కరెంట్ కనెక్షన్ ఇచ్చే వారు తప్పకుండ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని, చర్చిలు, మసీదులు ఇంతర ప్రార్ధన మందిరాలు ఉన్న ప్రదేశంలో గణేష్ మండపాలు ఉన్నట్లు అయితే వారి ప్రార్ధన సమయంలో సౌండ్ తగ్గించి ఇతర మతాల వారికీ ఇబ్బంది కలగకుండా గౌరవించాలని, గణేష్ విగ్రహలు ఏర్పాటు చేసేవారు తప్పకుండ పోలీస్ వారు పంపించు లింక్ ద్వారా ఆన్లైన్లో ఎన్రోల్మెంట్ చేసుకోవాలని, గణేష్ విగ్రహ నిమజ్జన సమయాలను ముందస్తుగా పోలీస్ వారికి తెలియజేయాలి. ఇతర మతాలను గౌరవిస్తూ ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకొని పోలీస్ డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని ములుగు డీఎస్పీ సుచించారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్ తో పాటు ములుగు సీఐ డి. సురేష్, ములుగు ఎస్సై వెంకటేశ్వర రావు, ములుగు శాంతి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## ఫోటో జర్నలిస్ట్ మధు గౌడ్ కు కన్సోలేషన్ బహుమతి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 20 మేజర్ న్యూస్: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్టాఫ్ ఫోటో జర్నలిస్టులకు నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ లో భూపాలపల్లి జిల్లా ఆంధ్ర జ్యోతి ఫోటో జర్నలిస్ట్ పాలకుర్తి మదు గౌడ్ కన్సోలేషన్ బహుమతికి ఎంపికయ్యారు.విజేతలను న్యాయనిర్ణేతలు ప్రకటించారు. కేయూ జర్నలిజం విభాగధిపతి సంగాని మల్లేశ్వర్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాదె లింగమూర్తి, కేయూ పూర్వ పీఆర్వో వేదాంతం కృష్ణమాచారి లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి కాంటెస్ట్ కు వచ్చిన ఫోటోలను పరిశీలించి ఎంపిక చేశారు. ప్రతీ ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించారు. కోడ్ నేమ్ ద్వారా ఫోటోలను ఎంపిక చేసిన తర్వాత పేర్లను ప్రకటించారు. ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలో మధు గౌడ్ కు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా భూపాలపల్లి సహచర జర్నలిస్టులు మధు గౌడ్ ను అభినందించారు.

# గోదావరి నది పరివాహక ముంపు ప్రాంతాలను సందర్శించిన ఎస్పీ శబరిష్

## వెంకట్రావుపల్లి గ్రామస్తుల పరామర్శ ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచన

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 20 (మేజర్ న్యూస్): గోదావరి ముంపు వరద ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శబరిష్ సూచించారు. గోదావరి నది పరివాహ ప్రాంతాలైన కన్నాయిగూడెం మండలంలోని సమ్మక్క సారలమ్మ బ్యారేజ్, ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్ట ప్రాంతాలను ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదికి వరద పెరిగి ఉదృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ముంపు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఎవరూ కూడా చేపల వేటకు వెళ్లడం కానీ, పడవలలో నదులు దాటడం కానీ చేయకూడదని హెచ్చరించారు. అనంతరం ముంపుకు గురైన వెంకట్రావుపల్లి గ్రామస్తులను





కలిసి పరామర్శించి వారి బాగోగులు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరద ఉధృతి తగ్గేవరకు బయటకు వెళ్లకూడదని సూచించారు. విపత్కర పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, డయల్100 ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షిణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్శనలో ఏటూరునాగారం ఏఎస్పి శివ ఉపాధ్యాయ, సీఐ ఏటూర్ నాగారం అనుముల శ్రీనివాస్, ఎస్సై ఏటూరునాగారం రాజ్ కుమార్, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు సరిపడా యూరియా పంపిణీ లో ప్రభుత్వాలు విఫలం

**- క్యూలైన్లో నిలబడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు**



**పాలకుర్తి ఆగస్ట్ 20 మేజర్ న్యూస్ (సూర్య)**

దేశానికి రైతే రాజు- రైతే వెన్నుముక అన్నదాత సుఖీభవ అంటున్న ప్రభుత్వాలు రైతాంగానికి పూర్తిస్థాయిలో యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కమిటీ సభ్యులు సోమసత్యం ఆరోపించారు.పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కోపరేటివ్ సొసైటీ సహకార సంఘం గోదాంలో యూరియా కొరకు బారులు తీరిన రైతుల సమస్యలను సిపిఎం బృందం అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదను దాటిపోతున్న సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడం లోడు వచ్చిందని తెలిసిన వెంటనే తెల్లారవారసరికి ఆయా కార్యాలయ ఎదుట లైన్లో నిల్చుంటున్నామని రైతులు తెలిపారు అన్నారు. రైతులు పాసుబుక్కులతో యూరియా కోసం వ్యవసాయ కేంద్రాల వద్ద లైన్లో నిలబడ్డారని యూరియా కోసం రైతులు ఇబ్బంది పడకుండా సంబంధిత అధికారులు చూడాలని రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యూరియాను సకాలంలో అందించాలన్నారు. పంటల సాగు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న రైతన్నకి యూరియా సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించాలని లేనియెడల రైతులను ఏకం చేసి ఉద్యమాలు ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చెరుపల్లి కొమురయ్య, వి నర్సిరెడ్డి, ఏ అంజిరావు, ఈ నరసయ్య, బి వెంకటయ్య, యాదమ్మ, సోమల్లయ్య, ఎన్ వెంకన్న, కె రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అధ్వర్యంలో ఘనంగా రావూజీ వర్ధంతి



**గార్ల అగష్టు 20 మేజర్ న్యూస్ ( సూర్య )**

అణగారిన వర్గాల ప్రజలు గిరిజన ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి చేసి అమరుడైన వీరుడు ఇస్లావత్ రావూజీ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్, మండల కార్యదర్శి ఎ.సత్యవతి లు అన్నారు. వెంకటాపురం చౌరస్తా లో ఉన్న స్థూపం వద్ద ఇస్లావత్ రావూజీ వర్ధంతి ని సిపిఎం అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.భాగం లోకేశ్వరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ సిపియం పార్టీకి,పేద ప్రజలు గిరిజనులకు రావూజీ చేసిన సేవలను కొనియాడారు. రావూజీ ఆశయసాధనకొరకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం ఇమ్మిడి గోవింద్ వి.పి.వెంకటేశ్వర్లు, ఎ.వీరాస్వామీ వీర భద్రం బాజీ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా లయన్స్ క్లబ్

**- డాక్టర్ బి. వీరన్న.**

**- చెప్పులు కుట్టే వారికి గొడుగుల పంపిణీ...**



**మహబూబాబాద్ ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య)**

నిరుపేదలకు అండగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ అద్యక్షులు డాక్టర్ బి. వీరన్న తెలిపారు. క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ డాక్టర్ వెనిగెళ్ల జగన్ మోహన్ రావు, లావణ్య దంపతుల పెళ్లి రోజు సందర్భంగా బుధవారం మానుకోట పట్టణంలో చెప్పులు కొట్టుకుని ఎండా, వానల్లో ఇబ్బంది పడుతున్న వృత్తిదారులకు గొడుగులు పంపిణీ చేశారు.

ఇందిరాగాంధీ సెంటర్, నెహ్రూ సెంటర్, శ్రీనివాస థియేటర్ సెంటర్లలో చెప్పులు కొట్టుకుని జీవనం సాగిస్తున్న వారికి గొడుగులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరన్న మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు చెందిన వారికి సేవలు అందేలా తమ క్లబ్ ద్వారా విస్తృతమైన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సీనియర్ వైద్యులుగా గుర్తింపు పొందిన డాక్టర్ జగన్ మోహన్ రావు తమ పెళ్లి రోజు సందర్భంగా తనవంతు సాయం అందిస్తు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. తమ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, కోశాధికారి కొండపల్లి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్, మైక్రో క్యాబినెట్ సభ్యులు అనుమాల వెంకటేశ్వర్లు, క్లబ్ బాధ్యులు డాక్టర్ వెనిగెళ్ల జగన్ మోహన్ రావు, పమ్మి సనాతన చారి, సాదుల సురేష్ బాబు, మాలె కాశీనాథ్, శ్రీరంగం నవీన్, అనుమాల సిద్దార్థ, సీఐటీయు జిల్లా నాయకులు ఆకుల రాజు, తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహనకు లఘు చిత్రాల ప్రదర్శన



**మహబూబాబాద్ ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య)**

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రాల్లోని ధర్మన్న కాలనీలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినిలకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పంపించిన లఘు చిత్రాలను ప్రదర్శించి చట్టాలపై అవగాహన కల్పించారు.పోక్సో చట్టం, ఉచిత న్యాయ సహాయం, మనోవర్తి, ప్రామిసరీ నోటు మొదలైన చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, ప్రభుత్వ న్యాయవాది సునీత,న్యాయవాది కాట్కూరి శ్రీనివాసరావు పాల్గొని పిల్లలకు చట్టాలపైన అవగాహన కల్పించడం జరిగింది.

# విద్యార్థికి అండగా నిలిచిన దాతలు



**పాలకుర్తి ఆగస్ట్ 20 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండలం కొండాపురం గ్రామానికి చెందిన భూక్య వంశీ ఉన్నత చదువుల కోసం ఢిల్లీ యూనివర్సిటీలో అడ్మిషన్ రావడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకునే పరిస్థితి భారంగా మారింది చదువులకు సహాయం అందించాలని విద్యార్థి కుటుంబం కోరడంతో సహృదయంతో మంచి మనసుతో స్పందించి వంశీ చదువుల కోసం 2003-24 పదవ తరగతి క్లాస్మేట్స్ కలిసి 22000 రూపాయలు ఆర్థిక సహాయం అందిచారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో డాక్టర్ సంజయ్,చిదిరాల మహేందర్,డాక్టర్ కొటేష్, ప్రముఖ వ్యాపారవేత్త రాపాక సంతోష్ ,హరీష్, బహుజన నాయకులు కమ్మగాని వెంకన్న గౌడ్ లు ఉన్నారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఉన్నత చదువుల కోసం పేదలకు చేయూతనిస్తామని తెలిపారు.ఉన్నత చదువులు చదివి స్థిరపడిన అనంతరం ఇతరులకు సహాయ పడాలని వారు సూచించారు.

# సిఐటియు లో చేరిన ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ లు

- ఐక్యంగా పోరాడాలి...
- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు

**మహబూబాబాద్ ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య)**



మానుకోట ప్రైవేట్ పాఠశాలలలో పనిచేసే బస్సు డ్రైవర్ లు సుమారు 100 మంది బుధవారం సమావేశం ఏర్పాటు చేసుకొని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న సమక్షంలో సిఐటియు లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక హక్కులు, సమస్యల పరిష్కారం కావాలంటే సిఐటియు ఒక్కటే శరణ్యమని, అందుకోసం రాబోయే కాలంలో తమ సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధిగా కృషి చేసే సిఐటియులో చేరుతున్నట్లు బస్సు డ్రైవర్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా పీ ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా జి శ్రీను, లింగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఆర్. ఉప్పలయ్య, సహాయ కార్యదర్శిలుగా మల్లేష్, పి శ్రీనివాస్, కోశాధికారిగా జి.వంశీలతో పాటు మరో పదిమందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని, కార్మికులకు ఎల్లవేళలా సిఐటియు అండదండగా ఉంటుందని అన్నారు.

# లయన్స్ క్లబ్ బీబాయిస్‌చే గొడుగు వితరణ



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 20):-**

లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ జిల్లా పూర్వ గవర్నర్ లయన్ డాక్టర్ డి. లవకుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఉదయం జనగామ బస్టాండు సమీపంలోని చిరు పండ్ల వ్యాపారి కి లయన్స్ క్లబ్ బి బాయ్స్ ఆధ్వర్యంలో గొడుగు వితరణ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కన్నా శ్రీనివాస్ మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో లయన్స్ సంస్థ వ్యాప్తికి కృషి చేసిన లవ కుమార్ రెడ్డి పూర్వ జిల్లా గవర్నర్గా తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులుగా విశేష సేవలు అందించి అందరి హృదయాలను చూరగోన్న ప్రేమ పాత్రుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ లవ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువకులైన బీ బాయ్స్ క్లబ్ సభ్యులు తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అంటూ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు, జోన్ చైర్మన్ బి. బాలభర్ద్వాజ్ క్లబ్ సభ్యులు మంగ వెంకటేశ్వర్లు, లగిశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**ఇనుగుర్తి, ఆగస్టు 20, మేజర్ న్యూస్ (సూర్య):**



భారత మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్,జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, దిశా కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న,చిన్ననాగారం గ్రామ పార్టీ అధ్యక్షుడు సతీష్,మాజీ ఎంపిటిసి కదిరే జగన్,మండల ఓబీసీ అధ్యక్షుడు హరి కృష్ణ,కాలేరు శివాజీ,మండల నాయకులు వల్లంల మురళి,బైరు శ్రీను,యాకాంతం, బైరు వేణు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు





**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు20):-**

జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో టీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రమేష్ యాదవ్ సమాజంలో ఉన్నత విలువలకు విలువను ఇస్తూ మునుముందు జర్నలిజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ ఉపాధ్యక్షులు సాంబయ్య రాజు,కోశాధికారి నవీన్ చారి, సహాయ కార్యదర్శులు అఫ్రోజు, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే పాలకుర్తి రైతాంగానికి యూరియా అందించాలి

- బి.ఆర్.యస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్



**పాలకుర్తి ఆగస్ట్ 20 మేజర్ న్యూస్ (సూర్య)**

యూరియా కోసం అరిగోష పడుతున్న రైతులను వెంటనే ఆదుకొని సరిపడి యూరియా ఇవ్వాలని పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని పాలకుర్తి సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గోదామును ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని లేకపోతే సకాలంలో యూరియా అందించకపోతే పాలకుర్తి రైతాంగం తరపున పెద్ద ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆయన సొసైటీ అధికారులతో మాట్లాడి యూరియా స్టాకు ఉన్నంతవరకు రైతులకు ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి,మండల నాయకులు కీర్తి రాజ్ కమల్,గాదెపాక శ్రీనివాస్, కొల నారాయణ, మహ్మద్ రాజ్ మహ్మద్,బానోత్ మహేందర్ నాయక్,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన బుర్ర అపర్ణ

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 20):-**



జనగామ మండలం, ఓబుల్ కేశ్వపురం గ్రామానికి చెందిన బుర్ర శంకరయ్యగౌడ్- లక్ష్మి దంపతుల కుమార్తె బుర్ర అపర్ణ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ విసి చేతుల మీదగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. కడు పేదరికంలో పుట్టిన అపర్ణ చాలా కష్టపడుతూ చదువుతూ చాలా కష్టమైన భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించడం మహిళ గా గర్వకారణం. డిగ్రీ వరకు జనగామలో చదివిన అపర్ణ పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సాధించి పీహెచ్డీకి కూడా ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సాధించి అక్కడే డాక్టరేట్ పట్టా నందుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మహమ్మద్ కలీం అహ్మద్ జెలీలి సారథ్యంలో నానోఫెరైట్ పై చేసిన పరిశోధన గాను ఈమె డాక్టరేట్ పట్టా అందుకున్నారు.ప్రస్తుతము హైదరాబాదులోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా భౌతిక శాస్త్ర విభాగంలో పనిచేస్తున్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ విగ్రహా ప్రతిష్ఠ వేడుకలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత....**

**నెల్లికుదురు ఆగస్ట్ 20 మేజర్ న్యూస్(సూర్య)**



మండల కేంద్రంలో మాల కులస్తుల ఆధ్వర్యంలో నూతనంగానిర్మించబడినముత్యాలమ్మతల్లి ఆలయంలో బుధవారంవిగ్రహప్రతిష్ట వేడుకలకు మహబూబాబాద్ జిల్లాబారాస అధ్యక్షురాలు మాలోతు కవితహాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు అశోదభాస్కర్,మయ్య వెంకన్న,గార ఉపేందర్,పత్తి దర్గయ్య,దాసరి యాకయ్య,రామచంద్రు,బిఆర్ఎస్ నాయకులు పరిపాటి వెంకట్ రెడ్డి,వెన్నాకుల శ్రీనివాస్,యాసం రమేష్,బత్తిని అనిల్,బిక్కు నాయక్,మండల యూత్ ప్రెసిడెంట్,పట్టణ ప్రధాన కార్యదర్శి వరిపల్లి వెంకటేష్,నాయకులువీరగాని మల్లేశం, ఆకుల ప్రభాకర్,పొన్నం రాము,బాణాల సంజీవ, పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురు

- వారం రోజుల్లో తెలంగాణకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా.
- యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం.
- ప్రతిపక్షాలు అనవసరంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయి.
- ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్.

**ఇనుగుర్తి, ఆగస్టు 20, మేజర్ న్యూస్ (సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని, ఎరువులకు సంబంధించిన అంశం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే ఉంటుందని అనవసరంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయొద్దని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీ నాయకులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అదే పక్క రాష్ట్రంలో ఉన్న తమ కూటమి ప్రభుత్వానికి మాత్రం సరిపడా యూరియా అందించి తెలంగాణపై పక్షపాతం చూపించడం సరికాదని అన్నారు. వారం రోజుల్లోగా తెలంగాణకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని ఇందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఎంతో కృషి చేశారని అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య,దిశా కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న,చిన్న నాగారం గ్రామ పార్టీ అధ్యక్షుడు సతీష్,మాజీ ఎంపిటిసి కదిరే జగన్,మండల ఓబీసీ అధ్యక్షుడు హరి కృష్ణ,కాలేరు శివాజీ,బైరు శ్రీను,యాకాంతం,బైరు వేణు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతనంగా నియమింపబడ్డ జిల్లా ప్రధాన కార్యదర్శులను సన్మానించిన బిజెపి మండల శ్రేణులు

### ముత్యాలమ్మ గుడికి 25 వేలవిరాళం అందజేసిన జాటోత్ హుస్సేన్ నాయక్....

**నెల్లికుదురు ఆగస్టు20 మేజర్ న్యూస్(సూర్య)**

భారతీయ జనతా పార్టీజిల్లా ప్రధానకార్యదర్శులుగా మదన్ నాయక్,మహేష్ లను నియమించడాన్ని హర్షిస్తున్నామనిబిజెపి మండల అధ్యక్షులు చందురాజు యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోనిగెస్ట్ హౌస్ లోజిల్లాప్రధానకార్యదర్శులుగా నియమించినతర్వాత మొదటి సారిమండలానికి రావడంతో మండల శాఖ ఆధ్వర్యంలోమండలంలోని పలు సమస్యలపై తహసిల్దార్ చందా నరేష్ కివినతి పత్రం అందజేసారు. మండల అధ్యక్షులు చందు రాజు యాదవ్ అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి



మదన్లాల్,మహేష్ లను శాలువాలుకప్పి సత్కరించినఅనంతరంమండల కేంద్రంలో నూతనంగా నిర్మింపబడినమాలలఆరాధ్య దైవమైన



ముత్యాలమ్మ తల్లి గుడికిజాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులుజాటోతు హుస్సేన్ నాయక్ 25వేల విరాళాన్నిఅందజేశారని దానినిజిల్లా ప్రధాన కార్యదర్శులు చేతుల మీదుగాఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూజిల్లా ప్రధాన కార్యదర్శులుగాఅవకాశం రావడంహర్షించదగ్గ విషయమని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలోభారతీయ జనతా పార్టీ గెలుపు కోసంప్రతి ఒక్కరూ కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి మండల ప్రధాన కార్యదర్శులు రాస యాకిరెడ్డి,బాదావత్ సురేష్,బిజెపి జిల్లా నాయకులు పాపారావు,బిజెపి మాజీ మండల అధ్యక్షులుకోటగిరి మురళి,మండల ఉపాధ్యక్షులు కుక్కల ఐలయ్య,బిజెపి మండల నాయకులువంగాలరామచంద్రు,టౌన్ అధ్యక్షులు ప్రవీణ్,తోటరమేష్, సట్ల సంతోష్,సురేష్,దుస్సయకన్నా,సురేందర్,శ్రీను,గబ్బర్, రత్తిరాం తండా బూత్ అధ్యక్షులుభూక్య రాంజి, హరికృష్ణ,చిటు,సోమన్న పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ లో సునీల్ కుమార్ గౌడ్ కు డాక్టరేట్ పట్టా



**మహబూబాబాద్ ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య)**



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన గాడిపల్లి చక్రయ్య (సీనియర్ జర్నలిస్టు) కుమారుడు సునీల్ కుమార్ గౌడ్ వ్యాయామ విద్యా (స్పోర్ట్స్) విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. హైదరాబాద్ లోని టాగూర్ ఆడిటోరియంలో మంగళవారం ఉదయం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో వర్సిటీ వైస్ చాన్సలర్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, భారత దేశ ఇస్రో చైర్మన్ నారాయణ్ సమక్షంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ సీనియర్ ప్రోపెసర్. వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, చిన్న గూడూరు గ్రామస్తులు, స్నేహితులు డాక్టర్. సునీల్ కుమార్ నీ అభినందించారు. గతంలో కాకతీయ యూనివర్శిటీలో జరిగిన 21వ స్నాతకోత్సవంలో బంగారు పతకం,ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 81వ స్నాతకోత్సవంలో వ్యాయామ విద్యా (స్పోర్ట్స్) విభాగంలో బంగారు పతకాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అందుకున్నారు.

# పాఠశాల పురోగతిని అడ్డుకునే ఆర్డర్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

- విద్యార్థుల తల్లిదండ్రులు
- ఎంఈఓ కి వినతిపత్రం అందజేసిన తల్లిదండ్రులు....



**నెల్లికుదురుఆగస్టు20 మేజర్ న్యూస్(సూర్య)**

పాఠశాల పురోగతిని అడ్డుకునే విధంగా ఇచ్చిన డిప్యూటేషన్ ఆర్డర్ ని వెనక్కి తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులుకోరారు. బుధవారం మండలంలోని సీతారాంపురంఎంపియుపిఎస్ పాఠశాలకుఇచ్చిన డిప్యూటేషన్ ఆర్డర్ వెనక్కి తీసుకోవాలనివిద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారి రాందాస్ కి ఆలేరు జిల్లా పరిషత్ పాఠశాలలోవినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూపాఠశాలలో ప్రస్తుతం ఆరు తరగతులలోమొత్తం 46 మంది పిల్లలుఉన్నారని ఈ సంఖ్యను మరింత పెంచేలాఉపాధ్యాయులు చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఈ సమయంలో డిప్యూటేషన్ ఆర్డర్ కారణంగాపాఠశాల పురోగతి దెబ్బతింటుందనివెంటనే డిప్యూటేషన్ ఆర్డర్ ని వెనక్కి తీసుకోవాలనిమండల విద్యాశాఖ అధికారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్,రమేష్,మహేష్,హరీష్,వేణు,బ్రహ్మం,శ్రీను,విజయ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ అంతం.. పీఆర్టీయు టీఎస్ పంతం...

- పీఆర్టీయు టీఎస్ మండల అధ్యక్షుడు గోపాల శ్రీధర్..
- మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్ధన్ రెడ్డి..
- బహిరంగ సభను జయప్రదం చేయండి...
- గోడపత్రికల ఆవిష్కరణ..

**కేసముద్రం,ఆగస్టు 20:**
సీపీఎస్ అంతం... పీఆర్టీయు టీఎస్ పంతం అని పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్ధన్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 1వ,తేదీన పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మహాత్మా గాంధీ సెంటర్ లో గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గోపాల శ్రీధర్, బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. బహిరంగ సభకు సీపీఎస్ ఉపాధ్యాయులు సీపీఎస్ అంతం పీఆర్టీయు టీఎస్ పంతం నినాదంతో భారీ సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఓపిఎస్ అందరు ఉపాధ్యాయులకు వర్తించే విధంగా తక్షణమే జీవో తీసుకువచ్చి అమలు చేయాలని శాంతి యుతంగా పీఆర్టీయు నిర్వహించే ఈ మహా ధర్నాలో ఉపాధ్యాయు లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కేసముద్రం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపాల శ్రీధర్,బీరం జనార్ధన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో హరినాథ్ ,సురేష్ నాయుడు ,కోటేశ్వర్, శ్రీనివాస్, నరసింహారెడ్డి , సత్యనారాయణ, మురళి రాజు,నాగరాజు, ఉపేందర్,పద్మశ్రీ ,జ్యోతి, కృష్ణవేణి ,మాధవి లత , మహాలక్ష్మి, స్వరూప , శోభ,సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

- సైబర్ నేరాలు పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కొత్తగూడ ఎస్. ఐ రాజుకుమార్



**కొత్తగూడ ఆగస్టు 20 (మేజర్ న్యూస్ (సూర్య)**
కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ . ఐ రాజు కుమార్ సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎస్ ఐ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన వీడియోలు మరియు సైబర్ క్రైమ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లను ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహన తోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.అనంతరం సైబర్ నేరాల పై అవగాహన వీడియోలను వాట్సప్ ద్వారా షేర్ చేశారు. సదరు వీడియోలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేర్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సైబర్ నేరాల పై రిపోర్ట్ కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్1930సంప్రదించాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930కి , సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (cyber-crime.gov.in) లో నమోదు చేయండి. విద్యార్థిని,విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మద్యం సేవించే వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**భీమదేవరపల్లి, ఆగస్టు 20(మేజర్ న్యూస్ సూర్య):**



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డా. రెహమాన్ అన్నారు. బుధవారం భీమదేవరపల్లి మండలంలోని కాశ కాలనీలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత వాతావరణంతో డెంగ్యూ, మలేరియా, నీళ్ల విరేచనాలు, జ్వరాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమతెరలు వాడాలని, ఇంటి ఆవరణలో, పరిసరాలలో నీరు నిలవకుండా చేసుకోవాలని, పాత టైర్లు, పనికిరాని ప్లాస్టిక్, గాజు సీసాలు, కొబ్బరి చిప్పలు తమ ఇంటి ఆవరణలో లేకుండా చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మోహన్, స్వరూప, ఆశా కార్యకర్తలు రజిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**దోర్నకల్ ఆగస్టు20: మేజర్ న్యూస్ (సూర్య)**



దోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 81 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ మండలపార్టీ అధ్యక్షులు జగదీష్ , గ్రామ పార్టీ అధ్యక్షులు బండి ఉదయ్ ,ఆంగోతు వెంకన్న,మాజీ సర్పంచ్ రాయల.వెంకటబాబు , లాలునాయక్,వెంకన్న,శంకర్ నాయక్,వేంకన్న,మండల మహిళా అధ్యక్షురాలు పసుపులేటి.కళావతి యూత్ నాయకులు మేకపోతుల శ్రీనివాస్ వెంకటరెడ్డి, కృష్ణ ,సురేష్,సాయి, మహేష్,నాగేశ్వరావు, యూత్ ఉపాధ్యక్షులు మధు గ్రామ అధ్యక్షులురావుల రామకృష్ణ,రాము మండల సీనియర్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల మహిళా నాయకురాలు,యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత...




**మహబూబాబాద్ ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య)**
మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన బాబురావు గత సంవత్సరం డిసెంబర్ 25 వ తారీఖున కొమ్ముగూడెం నుండి మహబూబాబాద్ కి వస్తుండగా తన సెల్ ఫోన్ పోగొట్టుకోగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మహిళా కానిస్టేబుల్ వి.ఉమ సెల్ ఫోన్ ను ట్రేస్ చేయగా బుధవారం ఎస్సైలు వి.దీపిక, కె .రవి కిరణ్ ల ఆధ్వర్యంలో బాధితునికి సెల్ ఫోన్ అప్పగించారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడిక ఇందిరా ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

**జనగామ టౌన్ ఆగస్టు 20 మేజర్ న్యూస్ సూర్య**

ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ పిలుపుమేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడిక ఇందిరా ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నారి మహిళా ఆరోగ్య సంకల్పం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ హై స్కూల్ జనగామ మరియు కస్తుర్బా విద్యాలయం చౌడారం గ్రామంలో ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఇందిర మాట్లాడుతూ బాలికలకు ఆరోగ్యం రక్షణ దృశ్య సానిటరీ నాప్కిన్ రెండు పాఠశాలల్లో దాదాపు 220 మంది బాలికలకు సానిటరీ నాప్కిన్స్ ఇవ్వడం జరిగిందిదీని ముఖ్య ఉద్దేశం బాలికలు ఆరోగ్యరీత్యా సురక్షితంగా ఉండడం కోసం ఆల్ ఇండియా నుండి పంపిన ఆల్కలాంబ కృతజ్ఞతలు మరియు రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావుకృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి కస్తూరిబా స్కూల్ చౌడారం స్పెషల్



ఆఫీసర్ రాణి జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ హై స్కూల్ అంకుల్ ఆలయ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సెక్రటరీ వంగాల కళ్యాణి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్ని బేగం జిల్లా జనరల్ సెక్రెటరీ గాడి పెల్లి సక్కభాయ్ బచ్చన్నపేట మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మిబూత్ మెంబర్స్ వేమల్ల పద్మఅండలు భాగ్య ధనలక్ష్మి ఉమా జోయ సుల్తానా నవనీత లక్ష్మి కౌసల్య అనిత తదితరులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా రాహుల్ గాంధీ జయంతి వేడుకలు

- అన్ని మతాల మధ్య సద్భావనను పెంపొందించాడు,
- దేశానికి సాంకేతిక విప్లవాన్ని పరిచయం చేసింది రాజీవ్ గాంధీనే
- మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్

**పెద్దవంగర ,ఆగస్టు 20, (సూర్య న్యూస్)**

భారతదేశంలో సాంకేతిక విప్లవాన్ని మొదటగా తీసుకొచ్చింది మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ అని ఆయన జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు.బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ భారత దేశంలో సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో బలమైన శక్తిగా మార్చిన ఏకైక వ్యక్తి రాజీవ్ గాంధీ మాత్రమేనని కొనియాడారు. అన్ని మతాల మధ్య సద్భావన పెంపొందించి ఐక్యమైన భారతదేశాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర వహించిన సందర్భంగా రాజీవ్ గాంధీ జయంతిని “సద్భావన దివస్” గా జరుపుకుంటారనీ అన్నారు. రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతోనే



ఈరోజు భారతదేశం ఇంతగా అభివృద్ధి చెందడానికి కారణమైందని అన్నారు.

యువతకు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన మహానేత రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మండల నాయకులు దుంపల శ్యామ్ సీతారాం నాయక్, దాసరి శ్రీనివాస్, ఆవుల మహేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన మానవత్వం అంటే ఇదే

## క్షతగాత్రులను హాస్పిటల్ కు తరలించిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నల్ల శ్రీరాములు



**దేవరుప్పుల ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య):**

రోడ్డు ప్రమాదానికి గురైన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు. బుధవారం లింగాలఘనపురం మండలంలోని వడిచర్ల గ్రామ పరిధిలో జనగామ-సూర్యాపేట ప్రధాన రహదారిలో సూర్యాపేట నుండి కరీంనగర్ వెళుతున్న బొలేరో కారు డివైడర్ ను ఢీ కొట్టడంతో కారులో ఉన్న దంపతులు ఘోర ప్రమాదానికి గురై కొన ఊపిరితో ఉండగా వారి ఇద్దరు పిల్లలు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. అదే సమయంలో దేవరుప్పుల నుండి జనగామకు వెళుతున్న దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు తన వాహనాన్ని రోడ్డుప్రక్కకు నిలిపి హుటాహుటిన ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని కారులో ఉన్న వారిని స్థానికులతో కలిసి కిందికిదింపి చిన్నారులకైన గాయాలను తన కర్చీఫ్ తో క్లీన్ చేసి చిన్నారులను జిల్లా కేంద్రంలో ఉన్న ఏరియా ఆస్పత్రికి అంబులెన్స్ లో తరలించారు. వారితో పాటు దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్, సాత్విక్, అఖిల్, స్థానికులు తదితరులు ఉన్నారు.

# పి ఆర్ టి యు టీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నాను విజయవంతం చేయాలి

**- మహబూబాబాద్ జిల్లా టిజిఓ అధ్యక్షులు ఎండి రఫీ**




**గూడూరు ఆగస్టు 20 మేజర్ న్యూస్( సూర్య):**

పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని మహబూబాద్ జిల్లా టీజీవో అధ్యక్షులు ఎస్ టి ఓ ఎండి రఫీ అన్నారు బుధవారం రోజున మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల గూడూరులో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహక దినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న మహాధర్నాగోడపత్రికను మహబూబాద్ జిల్లా టీ జి ఓ అధ్యక్షులు, గూడూరు ఎస్ టి ఓ ఎండి రఫీ గోడపత్రికను ఆవిష్కరించారు అనంతరం రఫీ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ ఓ పి ఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు మండల అధ్యక్షుల రవిచంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎలక్షన్స్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ ను రద్దు చేయడంతో పాటు ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని . అదేవిధంగా పిఆర్టియు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సెప్టెంబరు ఒకటవ తారీఖున ఇంద్ర పార్కు ధర్నా చౌక్ నందు నిర్వహిస్తున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు రవిచంద్ర పి ఆర్ టి యు మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ లక్ష పతి రాష్ట్ర కార్యదర్శి పి విజయ్ కుమార్ పాఠశాల హెడ్మాస్టర్ సదాశివ మండలంలోని పి ఆర్ టి యు యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి అందరి బాధ్యత

**జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి**

**ప్రభుత్వ పాఠశాలలో టై,బెల్ట్స్,షూస్,బ్యాగ్స్,డైరీ పంపిణీ**

**డోర్నకల్ ఆగష్టు20:మేజర్ న్యూస్ (సూర్య)**



డోర్నకల్ మండలం ముల్కలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులకు టైస్, బెల్ట్స్,షూస్,బ్యాగ్స్,స్టూడెంట్ డైరీస్ ని జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.దాతలు ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు శైలజ ఆమె మిత్రులు రజని,సత్యప్రియ, వెంకటరమణ,శ్యామ్ వీరందరు కలిసి విద్యార్థి,విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

- ఎనిమిదేళ్లుగా 1050 ఎకరాల్లో 700 మంది రైతుల గోస
- రైతులకు న్యాయం చేయలేని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను బదిలీ చేయాలంటూ ధర్నా
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి పట్టాలు జారీ చేయాలి
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టాలెక్కించాలె
- నారాయణపురం గ్రామస్తుల ధర్నా



**మహబూబాబాద్ ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య)**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులకు ఆ గ్రామంలో 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పట్టాభూములను 2017లో ప్రభుత్వం చేపట్టిన ధరణి భూ రికార్డుల ప్రక్షాళనలో 1827 ఎకరాల భూమిని అటవీ భూములుగా పేర్కొంటూ తమ పట్టాలను రద్దు చేసిందనీ,.1959సం లోని 2384 జీవో నెంబరు ప్రకారం నారాయణపురం గ్రామంలోని భూములను 2021,ఫిబ్రవరిలో రెవెన్యూ పట్టా భూములుగా తేలింది.అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో జూన్, 2021లో ఎంజాయ్ మెంట్ సర్వే చేసి 1827 ఎకరాల్లో 1633 ఎకరాలు సాగుభూమిగా తేల్చి ఇందులో 633 ఎకరాలకు పట్టాదారు పాస్పుస్తకాలు ఇచ్చారు.2022లో ధరణిలో రైతు పేరు అడవి,తండ్రి పేరు అడవి అని నమోదు చేశారు.దీంతో గతంలో సచివాలయ ముట్టడితో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ప్రభుత్వం జీవో నెంబరు 94ను జారీ చేసి రైతు పేరు,తండ్రి పేరు అడవి ని తొలగించాలని ఆదేశించినప్పటికీ ఇంకా 500 ఎకరాల వరకు అడవి పేరు అలాగే ఉంది.పలుమార్లు కేసముద్రం తహసిల్దార్, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు దరఖాస్తు చేసిన ఎటువంటి ఉపయోగం లేకపోయింది.కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా భూభారతి చట్టం అమలు సందర్భంగా అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నారాయణపురం గ్రామ సమస్యను ప్రస్తావించారు.ఈ మేరకు ఆరు నెలల క్రితం రెవెన్యూ,సర్వే అధికారులు బృందాలుగా గ్రామంలో తిరిగి క్షేత్రస్థాయిలో ప్రతీ రైతు వివరాలను నమోదు చేశారు.కేసముద్రంలో ఇటీవలె జరిగిన ఆరుగురు మంత్రుల పర్యటనలో బహిరంగ సభలోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను ఆదేశించినప్పటికీ జిల్లా కలెక్టర్ నేటికి పట్టాదారు పాస్పుస్తకాలు జారీ చేయలేదు.మిగిలిన 1050 ఎకరాల్లో 700 మంది రైతులు భూములను ఎంజాయిమెంట్ సర్వే నిర్వహించిన ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ అధికారులు పట్టాదారు పాస్పుస్తకాలు జారీ చేసేందుకు



పట్టించుకోవడంలేదు.దీని వల్ల 2017 నుంచి ఎనిమిదేళ్లుగా గ్రామంలోని 700 మంది రైతులు పంటరుణాలు,రుణమాఫీ,రైతుబంధు,రైతుబీమా తదితర ప్రభుత్వ పథకాలు అందకుండా రూ.15 కోట్ల విలువైన పథకాలను నష్టపోయారు. బుధవారం ధర్నా సందర్భంగా నారాయణపురం గ్రామ రైతులు మాట్లాడుతూ టీఎం33 మాడ్యుల్లో ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం, పాత పట్టాపాసు పుస్తకాలు కలిగి ఉన్నప్పటికీ 145 దరఖాస్తులను 2022 నుంచి జిల్లా కలెక్టరేట్లో పెండింగ్లో లో ఉన్నాయి. దరఖాస్తులను పరిష్కరిస్తే వెంటనే 350 ఎకరాలకు పట్టాపాస్పుస్తకాలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ జిల్లా కలెక్టర్ తీవ్ర నిర్లక్ష్యంతో నెలల తరబడి జాప్యం చేస్తున్నారన్నారు. ఎంజాయిమెంట్ సర్వేలో లేని రైతులకు సుమారు 150 ఎకరాలకు పట్టాలిచ్చారు. వీరిని డెలీట్ చేయాలని రెండేళ్ల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నామనీ తెలిపారు. విచారణలో తేలినప్పటికీ, స్వయంగా రైతులు లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినప్పటికీ ఆ పట్టాలను డెలీట్ చేయడంలేదన్నారు. సెప్టెంబర్ 2024 రాష్ట్ర ప్రభుత్వ జీవో 94 ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో 116, 117, 145 నుంచి 185 వరకు ఉన్న సర్వే నెంబర్లలోని సుమారు 500 పైచిలుకు ఎకరాలకు రైతు, తండ్రి పేర్లు అడవి అని ఉన్నప్పటికీ డెలీట్ చేయలేదనీ,వీటిని డెలీట్ చేస్తే శేత్వార్ విస్తీర్ణం తగ్గి వెంటనే రైతులకు పట్టాదారు పాస్పుస్తకాలు ఇచ్చే అవకాశం ఉంటుందనీ సూచించారు. 2025, ఫిబ్రవరిలో చేసిన ఎంజాయిమెంట్ జాబితాను వెల్లడించాలనీ,ఈ జాబితాను రహస్యంగా ఉంచుతున్నారన్నారు.ఈ జాబితాను వెల్లడిస్తేనే రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందనీ, రాష్ట్ర అసెంబ్లీలో,కేసముద్రం బహిరంగ సభలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పినప్పటికీ పట్టాలు జారీ కావడంలేదన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి నెలలు గడుస్తున్నప్పటికీ నేటికి ఏ ఒక్క రైతుకు కూడా రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వలేదనీ,ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి ఎంజాయిమెంట్ సర్వే నివేదిక ప్రకారం పట్టాపాస్పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.కలెక్టరెట్ ముట్టడి అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అందుబాటు లో లేకపోవటం తో ఆరు గంటల ధర్నా అనంతరం అదనపు కలెక్టర్ (రెవిన్యూ) అనిల్ కుమార్ వద్దకు పోలీసు బలగాలు తీసుకెళ్లి మరల వినతి పత్రం అందించడంతో కొంతమేర స్పందించి తనవంతుగా ఉన్నదాఅధికారులకు నివేదిక సమర్పించి సాధ్యమైనంతవరకు సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.



## జాతీయ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ

- మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు
- ఘనంగారాజీవ్ గాంధీ 81వజయంతివేడుకలు



**నెల్లికుదురుఆగస్టు,20,మెజర్ న్యూస్ (సూర్య):**

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను బుధవారంమండల కేంద్రంలో స్థానిక విశ్రాంతిభవనంలో మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లతో కలిసి కాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షుడుగొల్లపల్లిప్రభాకర్ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించి కేక్ కట్ చేసిమిఠాయిలుపంచారు. అనంతరంవారుమాట్లాడుతూ 18 ఏళ్ల వయసులో ఓటు హక్కు కంప్యూటర్లను పరిచయం చేసిన గొప్ప దర్శనీయ నాయకుడిగా, జాతీయ సమగ్రత కోసం ప్రాణత్యాగంచేసిన వ్యక్తిగా నిలిచిపోయాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైరుఅశోక్, పెరుమాండ్లగుట్టయ్య, ఆకుల కొమరయ్య,దాసరి ప్రకాష్, మాధురి ప్రశాంత్, గుబులోతుయాకూబ్(లక్కీ)తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్..



**కేసముద్రం,ఆగస్టు 20:**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్ బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి మండలాల పరిధిలోని కోరుకొండపల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని (పీహెచ్సీ ఇనుగుర్తి పరిధి),ధన్నసరి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని (పీహెచ్సీ కేసముద్రం పరిధి) సందర్శించారు. ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆరోగ్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. ప్రత్యేకంగా ప్రస్తుత కాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులపై గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించాలని, వర్షాభావ పరిస్థితుల్లో వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. అవసరమైతే గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతి కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను సమగ్రంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు.మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగేలా పర్యవేక్షించా లన్నారు.ఎవరైనా అబార్షన్లు ప్రోత్సహిస్తే అలాంటి వారి సమా చారాన్ని ప్రభుత్వ వైద్యులకు అందించా లన్నారు.సీజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని,పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని,అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్స రములు పైబడిన వారందరిని పరీక్షించాలని,రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని , టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, కేసముద్రం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ నంబి కిషోర్, డిప్యూటీ డెమో ప్రసాద్, సి హెచ్ ఓ సాజిద్,హెచ్ ఈ ఓ లోక్య, యం ఎల్. హెచ్ పి లు, ఆరోగ్య సిబ్బంది ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఆర్టియు మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

## - సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## - పిఆర్టియు మండల అధ్యక్షులు అంబటి అంజయ్య

**దేవరుప్పుల ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య):** పీఆర్టియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో జరగనున్న సిపిఎస్ ను రద్దు చేయాలని మహాధర్నా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం దేవరుప్పుల మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో ఎంఈఓ గుంటిపల్లి కళావతి ఆధ్వర్యంలో మహా ధర్నా పోస్టర్ ను పిఆర్టియు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షులు అంబటి అంజయ్య మాట్లాడుతూ.. జీవితాంతం ఉద్యోగులుగా ప్రజాసేవ చేసిన ఉపాధ్యాయుల, ఉద్యోగుల జీవితాలను "కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్" అంధకారం చేస్తుందని అన్నారు. షేర్ మార్కెట్ ఒడిదుడుకుల మధ్య రిటైర్మెంట్ తర్వాత వారి జీవితం రోడ్డునపడే పరిస్థితి రావచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేని కాంట్రిబ్యూట్ దీని విధంగా 30 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనంతరం ఎలాంటి అస్యూరెన్స్ లేకుండా ఉన్నటువంటి షేర్ మార్కెట్ పెట్టుబడులపై ఆధారపడిన స్థిరమైన పెన్షన్ లేని లోపభూయిష్టమైన, అసంబద్ధమైన విధానాన్ని వెంటనే రద్దు చేయాలని అలాగే గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే బిక్ష కాదని అది ఉద్యోగి హక్కు అని పెన్షన్ ఉద్యోగి ప్రాథమిక హక్కు అని 1982 లో సుప్రీంకోర్టు తెలిసిందని అన్నారు. టీజీఈ జేఏసీ జిల్లా అధ్యక్షులు ఎండి ఖాజా షరీఫ్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం పెన్షనర్ ఎలాంటి పెన్షన్ లేక టెన్షన్ గా బ్రతకవసి వస్తుందని ఐదు సంవత్సరాలు మాత్రమే ప్రజా ప్రతినిధిగా పనిచేసిన వారికి మాత్రం జీవితాంతం పెన్షన్ ఉందని దశాబ్దాల కాలం సేవలందించిన ఉద్యోగికి మాత్రం పెన్షన్ లేదని ఇటీవల కేంద్ర ప్రభుత్వం మళ్ళీ కొత్తగా ఏకీకృత పెన్షన్ అనే మరో కొత్త మోసానికి తెరతీసిందని సిపిఎస్ గాని యుపిఎస్ గాని రెండు ఉద్యోగి పాలిట శాపంగా ఉన్న పెన్షన్ పెన్షన్ విధానానికి బదులుగా పాత జంక్షన్ విధానం మాత్రమే కావాలని ఇలాంటి చందా విధానం లేని పెన్షన్ విధానం కావాలనే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1న సంఘం ఆధ్వర్యంలో చేపట్టి మహాధర్నాలో ప్రతి సిపిఎస్ ఉపాధ్యాయుడు తమ బాధ్యతగా పాల్గొని మహాధర్నాను విజయవంతం చేసి ప్రభుత్వానికి మన పోరాట స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి గోలి తిరుపతి రెడ్డి రాష్ట్ర బాధ్యులు వనంలక్ష్మణ్ రావు దోసపాటిశ్రీనివాస్ మదన్మోహన్రెడ్డి శోభారాణి మెతుకురాజు బైరీ అశోక్ దాసరి వెంకన్న పద్మావతి రామన్న మాధవి తదితరులు పాల్గొన్నారు.




# కేంద్రప్రభుత్వం చేసిన తప్పుకి రాష్ట్ర ప్రభుత్వాన్ని దూషించడంసరికాదు

## - డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్

**నెల్లికుదురుఆగస్టు 20 మేజర్ న్యూస్(సూర్య)**



తెలంగాణ రాష్ట్రంలోయూరియా కొరత ఏర్పడడానికి కేంద్రప్రభుత్వమేకారణమని,వారు చేసిన తప్పుని రాష్ట్రప్రభుత్వంపై రుద్దడంసరికాదని కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులుగుగులోతు బాలాజీ నాయక్ అన్నారు. బుధవారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూఎరువులకు సంబంధించిన అంశం కేంద్ర ప్రభుత్వంఆధీనంలోనే ఉంటుందని,అనవసరంగారాష్ట్ర ప్రభుత్వంపైఅబాండాలు మోపవద్దని అన్నారు.పక్క రాష్ట్రంలో ఉన్నకూటమి ప్రభుత్వానికి సరిపడా యూరియా అందించి, తెలంగాణ రాష్ట్రప్రజలపై పక్షపాతంచూపుతున్నారని అన్నారు.రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్యపరిష్కార దిశగా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల పోరాటం ఫలించిందని పార్లమెంట్ భవనం ఆవరణలో ఆందోళనచేపట్టిరైతులసమస్యలను దేశానిక తెలియజేసిన అనంతరం కంద్రంస్పందించిరాబోయే వారం రోజుల్లో 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాతెలంగాణకు రావడానికిఆమోదం తెలిపిందనిఅన్నారు. ఎప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలక్షేమం కోసంన్యాయంగా పోరాడుతుందని అన్నారు.రాష్ట్రానికి కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ వివక్ష కారణంగానే జరిగిందని, దానిని ప్రతిపక్ష పార్టీలుకుట్రలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపైబురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.రైతులు ఆందోళన పడవద్దని వారం రోజుల్లోరైతులందరికీయూరియాఅందుబాటులో ఉంటుందని కొద్దిగా సమయంమనం పాటించాలని కోరారు.

# ఘనంగా ఐటీ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**బయ్యారం మేజర్ న్యూస్ సూర్యఆగస్టు 20.**



ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కొత్తపేట సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ



మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో బుధ వారం ఘనంగా నివాళులు అర్పి ంచారు. ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక,సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని,స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కారుబోతుల రామ్మూర్తి, వడ్లమూడి సురేష్,నిమ్మగడ్డ శివ,బొమ్మ కంటి రాంబాబు,కడియాల వెంకటరామయ్య,చల్ల సురేష్, గంగావతి గోపాల్,అవిరినేని వెంకటేశ్వరరావు,భూక్య సతీష్,బుర్ర దుర్గారావు,కత్తి కృష్ణ,దానసరి వీరభద్రం,పెనుగొండ పుల్లయ్య,భూక్య శీను,పసుపులేటి సతీష్,బోడ సాయి,బానోతు రాజు,భూక్య బాలకృష్ణ,పెనుగొండ నరేష్,జంపాల కుమార్,పుల్లూరి బాలరాజు,ఉన్న రామయ్య,శ్రీను,వెంకన్న,దెబ్బ రామకృష్ణ,సత్యం,చల్ల ఉపేందర్, పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**దేవరుప్పుల ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య):**



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,మండల ఎస్టీ,ఎస్సీ, బీసి మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు భూక్య సజ్జన్,ఇనుముల నాగరాజు,కాడబోయిన గణేశ్, ఎండి గులాం ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనగిరి యాకస్వామి,ఓడపల్లి రవి,రెడ్డిరాజుల రమేశ్,రాంచందర్ నాయక్,రాజేందర్ నాయక్, జక్కుల గంగరాజు కడారి అంజయ్య, గుగులోతు నరేందర్ రాజేందర్ ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు అప్పుల ఉప్పులయ్య వరికెల రతన్,శ్రీనివాస్,యాదగిరి,యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో,సంవత్సరం జైలు శిక్ష విధించిన కోర్ట్

## - ఎస్ఐ తిరుపతి

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 20.**





మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఒక గ్రామంలో బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కొట్టె చెన్నయ్య పై గత 01/02/2025 రోజున బయ్యారం పోలీస్ స్టేషన్ లో బాధితురాలి తల్లి తన కూతురు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి పై ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.తిరుపతి క్రైమ్ నెంబర్ 16/2025,యు/ఎస్ఈసి 329(4),77,79 బిఎన్ ఎస్ 11,ఆర్/డబ్ల్యు,,, 12 అఫ్ పోక్సో ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది.కోర్ట్ ట్రయల్ లో సాక్ష్యధారాలను కోర్ట్ లో ప్రవేశపెట్టగా సాక్ష్యధారాల ఆధారంగా డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్ట్ జడ్జి ఎమ్,డి, అబ్దు ల్ రఫీ బుధవారం తీర్పు వెలువరించినట్లు తెలిపారు.ఒక సంవత్సర%శీ% జైలు శిక్ష , 600 రూపాయల జరిమానా విధించినారు . కేసు నమోదు ఇన్వెస్టిగేషన్ చేసిన బయ్యారం ఎస్ఐ తిరుపతి ని, కోర్ట్ కానిస్టేబుల్ రాజు ను, కోర్ట్ లైసన్ ఆఫీసర్ జీనత్, పి.పి వెంకటయ్య, గణేష్ ఆనంద్ లను మహబూబాబాద్ జిల్లా సుధీర్ రాంనాథ్ కేకాన్ అభినందించినట్లు పేర్కొన్నారు.

# దేశాభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం...

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు..**
**- ఘనంగా దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..**

**కేసముద్రం, ఆగస్టు 20:**
దేశ అభివృద్ధి కోసం భారతదేశ దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా గాంధీ సెంటర్ లో దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ...ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని అన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముందున్న కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, నాయకులు దామరకొండ ప్రవీణ్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,భీల్యా, భూలోక్ రెడ్డి,పోకల శ్రీనివాస్, తరాల సుధాకర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, ఎండీ రషీద్ ఖాన్, ఎండీ నవాజ్ అహ్మద్, మాజీ ఉప సర్పంచ్ రఫీ, మాజీ వార్డు మెంబర్ బాలు నాయక్, సాంబయ్య,అల్లం నిరంజన్,కనుకుల రాంబాబు,నయీం,తోట అఖిల్, ముజ్జు షేక్, కాట్రేవుల హరికృష్ణ, ఎండీ సమీర్, ఎండీ అలీమ్, కొల్లూరి శ్రీనివాస్,వెలిశాల కమల్,బాల్ మోహన్, బధ్య నాయక్,సుందర్ వెంకన్న,శ్రీను,కళాధర్,సముద్రాల మహేష్,బోడ విక్కి,కాట్రేవుల సతీష్, రాజేష్,పరకాల కుమార్, ఆగే చిన్న వెంకన్న, నూరోద్దీన్,విజేందర్ రెడ్డి, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా యూరియా నిల్వ చేస్తే లైసెన్సులు రద్దు చేస్తాం



**ఇనుగుర్తి, ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య):**
ఇనుగుర్తి మండలంలోని రైతులకు యూరియా కోరతను తగ్గించేందుకు మండల టాస్క్ ఫోర్స్ బృందం మండలంలోని ఎరువుల డీలర్లతో బుధవారం రైతు వేదికలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985 ను అతిక్రమించి గోదాములలో అక్రమంగా యూరియా బస్తాలను నిల్వ చేస్తే అట్టి దుకాణాల యొక్క లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. డీలర్లు వారికి వచ్చే యూరియా,ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిష్టర్ లో పొందుపరిచి,ప్రతి రైతుకు బిల్లును ఇవ్వడమే కాకుండా రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలి. ఒకవేళ రైతులకు యూరియాను ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరకు అమ్మినట్లయితే అట్టి షాప్ యజమాని పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతే కాకుండా గోదాంలో ఉన్న నిల్వ,ఈ పాస్ ఆన్లైన్ డేటా,స్టాక్ బోర్డులో చూపుతున్న నిల్వ సమానంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి, మండల వ్యవసాయ అధికారి మహేందర్ నాయక్,తహశీల్దార్ తరంగిణి పాల్గొన్నారు.

# బోదకాలు నివారణ చర్యలపై బయ్యారంలో కేంద్ర బృందం తనిఖీ





**బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 20.**
బోదకాల వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే బోధకాల వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చని కేంద్ర బృందం ప్రతినిధి డాక్టర్ నిర్మల్ జోయ్ అన్నారు. బుధవారం బయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కేంద్ర బృంధం ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి బోధకాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని బోధకాల నిర్మూలనపై ఇంటింటి సర్వే ద్వారా మందుల పంపిణీ విషయాలపై పలు కాలనీలను పరిశీలించి మందుల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పర్వీన్ మామ,డాక్టర్ సునీల్, ఎస్ సుధీర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విజయ్ కుమార్,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**గూడూరు ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య)**
బుధవారం రోజు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి పూలతో నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ల వెంకన్న మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి,గూడూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు,మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కిరాణా షాపు షెట్టర్ కు వేసిన తాళం పగలగొట్టి చోరికి పాల్పడ్డ దొంగ

**శాయంపేట, ఆగస్టు 20, మేజర్ న్యూస్ సూర్య :**
మండల కేంద్రంలోని మైలారం గ్రామంలో కిరాణా షాపు షట్టర్ తాళం రాత్రి వేళలో పగలగొట్టి చోరికి పాల్పడిన సంఘటన మంగళవారం జరిగిందని ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపారు. ఎస్సై పరమేశ్వర్ కథనం ప్రకారం మండలంలోని మూల రాజు కిరాణం షాప్ షెటర్ కు వేసి ఉన్న తాళం ను అదే గ్రామానికి చెందిన ఆకారపు కుమారస్వామి పగలకొట్టి షాపు లోపలికి ప్రవేశించి ముందుగా వేసుకున్న పథకం ప్రకారం గల్ల పెట్టె లోని పదివేల రూపాయలను దొంగిలించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు కుమారస్వామిని అరెస్ట్ చేసి పరకాల మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విదించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జె పరమేశ్వర మాట్లాడుతూ మండల ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# కాజీపేట చౌరస్తాలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కాజీపేట ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య)**
భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాజీపేట చౌరస్తాలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ కేక్ ను తెప్పించి పాదచారులకు పంచిపెట్టడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ఐటీ రంగాన్ని, టెలి కమ్యూనికేషన్ ని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత, 18 సంవత్సరాల నుండి యువతకు ఓటు హక్కు కల్పించిన నాయకులు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు రామకృష్ణ, ఒజ్జా కరుణాకర్, మాచర్ల జయకర్, నర్సింగ్, వెంకట్, దొంగల కుమార్, దువ్వా రాజులు, రజియా, సరోజన, మంతుర్తి బొంద్యాలు, కూకట్ల రమేష్, ఆవుల రాజేష్, గణేష్, గాలి శ్రీను, మాతంగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పుల మండలంలో పర్యటించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య):**
దేవరుప్పుల మండల పరిధిలో బుధవారం పలు గ్రామాలలో పర్యటించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి. ఈ సందర్భంగా మండల పరిధిలో జరిగిన పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో వారి వెంట మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు ఉన్నారు.

# గణపతి నవరాత్రుల సందర్భంగా శ్వేతార్క దివ్య క్షేత్రంలో 16 రోజులపాటు విశేష పూజలు

**కాజీపేట ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య)**

హనుమకొండ జిల్లా కాజీపేట మండలం లోని విష్ణుపురంలో గల తెలంగాణ గణపతి గా పిలవబడుతున్న స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రుల ఉత్సవంల సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్వేతార్కముల గణపతి దేవాలయం వైదిక నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణమాసం బహుళ త్రయోదశి ఆగస్టు 21వ తేదీ నుండి భాద్రపద శుద్ధ చతుర్దశి సెప్టెంబర్ 6వ తేదీ వరకు స్వయంభు శ్రీ శ్వేతార్కముల గణపతి నవరాత్రి కళ్యాణోత్సవములను 16 రోజులపాటుగా పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి మరియు శ్రీశ్రీశ్రీ మధుసూదనంద సరస్వతి స్వామి ఆశీస్సులతో గురువర్యులు బ్రహ్మశ్రీ ఒజ్జాల రాధాకృష్ణ శర్మ సిద్ధాంతి అనుగ్రహంతో కీర్తిశేషులు బ్రహ్మశ్రీ అయినవోలు అనంత మల్లయ్య శర్మ సిద్ధాంతి ఆశీస్సులతో జరుపబడుటకు నిర్ణయించడమైనది. శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవములు మరియు దీక్షాధారణలు ఇత్యాదివి జరుపబడును. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రతినిత్యం శ్రీ స్వామివారికి వివిధ రీతులలో అభిషేకములు, అలంకారణములు, ప్రత్యేక పూజా కార్యక్రమములతో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమములతో జరుపబడును. కావున, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కవిత్వ కళ నీరాజనంతో విలసిల్లుతూ కోటి సూర్యసమప్రభూలై క్షిప్రాప్రసాదిగా వేలాది మంది భక్తుల కోరికలను తీరుస్తూ, 29 మంది దేవతామూర్తులతో సపరివార సమేతంగా కొలువుతీరి ఉండి ప్రత్యక్ష నిదర్శన గణపతిగా ప్రకటింపబడుతున్న స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి స్వామి వారిని యధావకాశముగా ఒక్కసారైనా దర్శించి, ఆరాధించి






తీర్థప్రసాదములను స్వీకరించి తరించవలసిందిగా కోరుతున్నాము అని అన్నారు. అనంతరం దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయికృష్ణశర్మ సిద్ధాంతి మాట్లాడుతూ శ్వేతార్క దేవాలయంలో నిర్వహించబడుతున్న 16 రోజులపాటు నిర్వహించబడుతున్న ప్రత్యేక పూజారి కార్యక్రమాలలో మొదటిరోజు విశేషమైన మాస శివరాత్రి పూజలు, క్షీరోదకాభిషేకము, పంచాన్నిక దీక్షతో గణేశా యాగం నిర్వహించబడును. రెండవ రోజు శాకంబరి పూజ, మూడవరోజు పొలాలఅమావాస్య బోనాలు, నాలుగవ రోజు కొమురవెల్లి ఆస్థానం కళాకారులచే ఒగ్గుకథ ప్రత్యేక పూజలు. ఐదవ రోజు సహస్రావర్తన అభిషేక పూజలు, ఆరవ రోజు మట్టి గణపతుల వితరణ, నిత్య గణపతి నవగ్రహ పాశుపత హోమము నిర్వహించబడును. ఏడవ రోజు వినాయక చవితి సందర్భంగా పంచామృత పంచవర్ణ నది సముద్ర సుగంధద్రవ్యభిషేకము, ఆది గణపతికి వెండి కవచ అలంకరణ నిర్వహించబడును. 8వ రోజు ఋషి పంచమి సందర్భంగా సింధూరవర్ణాభిషేకము, సప్తఋషిలతో ఏకాక్షర గణపతి హోమము. తొమ్మిదవ రోజు సూర్యషష్టి చెరుకు రసం తో సప్తవర్ణాభిషేకం. పదవరోజు గణపతికి తేనె మరియు చక్కర తో అభిషేకము నిర్వహించబడును.

11వ రోజు తాంత్రిక పూజలు మరియు కులాలు వర్ణాభిషేకము నిర్వహించబడును. 12వ రోజు జేష్ఠష్టమి సందర్భంగా స్త్రీమూర్తులు పిల్లలను నుండి సేకరించిన పసుపుతో దాదాపుగా 588 కిలోల పసుపుతో జ్యేష్టా దేవిని తయారుచేసి విశేష గౌరీ పూజలు మరియు సహస్త్ర లింగార్చన నిర్వహించబడును. 13వ రోజు లక్ష గరిక పూజ, గజలక్ష్మి వ్రతం నిర్వహించబడును. 14వ రోజు కుంకుమ పూజ 15వ రోజు వామన జయంతి సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు లక్ష్మీ సరస్వతి మూర్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించబడును. 16వ రోజు పూర్ణాహుతి, గణపతి కళ్యాణోత్సవం నిర్వహించబడును అని తెలిపారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు




**భీమదేవరపల్లి, ఆగస్టు 20(మేజర్ న్యూస్ సూర్య):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో గ్రామ దేవత పోచమ్మకు ప్రజలు బోనమెత్తారు. బుధవారం గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బోనం తయారు చేసుకుని మహిళలు ఆలయానికి తరలివెళ్లారు. గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. యువకుల కేరింతల మధ్య బోనాలు, ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పోచమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని మొక్కుకున్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ జన్మదిన వేడుకలు

**- దంతాలపల్లి మండలం ముఖ్య నాయకులు**





**దంతాలపల్లి,ఆగస్టు 20 (సూర్య న్యూస్) :**

మాజీ మంత్రి, డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ జన్మదిన వేడుకలను బుదవారం మాజీ ఎమ్మెల్యే స్వగృహం ఉగ్గంపల్లిలో ఘనంగా నిర్వహించారు. దంతాలపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా ఉగ్గంపల్లికి తరలివెళ్లి కేక్ కట్ చేసి,శాలువాలు,గజమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి,బారాస పార్టీ మండల నాయకులు నాగిరెడ్డి వెంకటరెడ్డి,బారాస పార్టీ యువజన మండల అధ్యక్షులు వీరబోయిన కిషోర్,బారాస పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకృష్ణ,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బాణోత్ స్రవంతి కి డాక్టరేట్ పట్టా...

**మహబూబాబాద్ ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య)**



ప్రస్తుతం హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (హడ్కో) లో ఫైనాన్సింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో ఫైనాన్స్ విభాగంలో సీనియర్ మేనేజర్గా హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్న స్రవంతి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో డా. సుధా వేప పర్యవేక్షణలో భారతదేశం లోని సహకారబ్యాంకుల పైన కోవిడ్ యొక్క ప్రభావం అనే విషయం మీద చేసిన పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ లో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ చేతుల మీదుగా పిహెచ్ డి పట్టా అందుకున్నారు. స్రవంతి మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం, భీల్యా నాయక్ తండ గ్రామ పంచాయతీకి చెందిన బాలునాయక్, దివంగత అరుణబాయి ల కుమార్తె, స్రవంతి కి చదువు పట్ల ఉన్న శ్రద్ధ, పట్టుదల, జరిపిన కృషి ఫలితంగా డాక్టరేట్ పట్టా పొందారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ ఐయంఏ అధ్యక్షుడు డాక్టర్ బాణోత్ నెహ్రూ నాయక్, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు హర్షాన్ని వ్యక్తం చేశారు.

## కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక...



**కేసముద్రం,ఆగస్టు 20:**

కేసముద్రం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సంఘం మండల 18వ,వార్షిక సర్వసభ్య సమావేశంలో కేసముద్రం విలేజ్ మాజీ సర్పంచ్ రడం వెంకన్న సంఘం మండల అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా మోడెం రవీందర్ గౌడ్, కోశాధికారిగా బండారు విజేందర్,ఉపాధ్యక్షులుగా చీకటి వెంకట్రామ్ నరసయ్య, పెదగాని రాము, మాచర్ల నవీన్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షులు చి లువేరు సమ్మయ్య గౌడ్, సీనియర్ నాయకులు కన్న యాకయ్య, బండారు దయాకర్, చిర్ర యాకాంతం గౌడ్ పాల్గొన్నారు.

# యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలి
- రైతులను ఇబ్బంది పెడితే లైసెన్సులు రద్దు చేసి చర్యలు తీసుకుంటాం
- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు
- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మరిపెడ,ఆగస్టు 20,మేజర్ న్యూస్(సూర్య):**
జిల్లాలోని రైతులు ఎవరు అధైర్య పడొద్దని,అందరికి సరిపడ యూరియాను తెప్పిస్తున్నామని,ఫెర్టిలైజర్ షాపుల నిర్వాహకులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం ఆయన మరిపెడ,మండలాల్లోని ఫెర్టిలైజర్ షాపులు, గోదాముల్లో వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అనవసరంగా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే,అధిక ధరలకు విక్రయించిన,అక్రమ నిలువలు చేసిన, శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, వారు హెచ్చరించారు.మరిపెడ మండలం తానంచర్ల,దంతాలపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప టెండరస్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన (రెవెన్యు) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ షాపులోని స్టాక్ నిల్వలను, తీసుకున్న వారి రశీదు లను తనిఖీ చేశారు.తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు,విజయనిర్మల, శ్రీనివాస్,సంబందిత మండలాల తహసిల్దార్ లు, రాజేశ్వరరావు,కృష్ణవేణి, మరిపెడ వ్యవసాయ అధికారి వీరా సింగ్, తదితరులు పాల్గొన్నారు. కాగా కలెక్టర్ ఆదేశానుసారం వ్యవసాయ శాఖ తో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లు చేపట్టగా ఫెర్టిలైజర్ నిబంధనలకు లోబడి పని చేయని చిన్నగూడురు మండలంలోని తేజస్వాని, మరిపెడ మండలంలోని వినయ్,ఫెర్టిలైజర్ షాపుల లైసెన్సులు రద్దు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు.

## కేసముద్రంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సర్వీస్ పాయింట్ ప్రారంభం



**కేసముద్రం, ఆగస్టు 20:**
కేసముద్రం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ భవనం పైన గల మొదటి అంతస్తులో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఆఫీస్ ను బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి అతిధులుగా కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టాటా వరంగల్ బ్రాంచ్ మేనేజర్ కె.లక్ష్మణ్, సీ బీ ఏ వీరేశం, మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి చందా గోపి, బానోత్ బాలు నాయక్, సుధాకర్, జాఫర్, తుంపిల్ల వెంకన్న, వీరన్న, ఉపేందర్, టాటా ఎస్బిఏ సత్యం , నగేష్ , కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ప్రారంభోత్సవ అనంతరం టాటా లైఫ్ ఇన్స్యూరెన్స్ యొక్క ప్రాముఖ్యత గురించి మేనేజర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి జీవిత భీమా అనేది తప్పని సరిగా కల్పించాలనే సంకల్పం తో ఈ రోజు టాటా కార్యాలయం ప్రారంభించినట్లు తెలిపారు.అలాగే సీనియర్ లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్లానర్ డాక్టర్ మోహన్ నాయక్, వనిత మాట్లాడుతూ కేసముద్రం మండల ప్రజలు, పట్టణ వాస్తవ్యులు అందరూ ఈ సర్వీసు పాయింట్ ను ఉపయోగించుకోవాలని కోరారు.

## దంతాలపల్లి లో యూరియా కోసం రైతుల రాస్తారోకో





**దంతాలపల్లి,ఆగస్టు 20,(సూర్య న్యూస్):**
రైతులకు సరిపడా యూరియా లేకపోవడంతో రోజుల తరబడి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద యూరియా కోసం,రైతులు పడిగాపు కాస్తున్నారు.బుదవారంయూరియా లేకపోవడంతో బొడ్లాడ స్టేజి వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో చేశారు.రైతులకు మద్దతుగా రైతు సంఘం ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులకు వెంటనే యూరియా అందించాలని, ఎక్కువ మొత్తంలో దిగుమతి చేసుకొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై పిల్లల రాజు చేరుకొని కేంద్రం ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్టానికి సరఫరా చేస్తున్నట్లు ప్రకటించిందని,వ్యవసాయ అధికారులతో మాట్లాడగా ఒక వ్యాగిన్ యూరియా దిగుమతి అయినదని మధ్యాహ్నం వరకు గోదాంకు రాగానే రైతులకు యూరియా అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలుపగా, విషయాన్ని రైతులకు తేలిపి యూరియా అందుతుందని భరోసా కల్పించడంతో రైతులు రాస్తారోకోని విరమింప చేశారు.కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## 'రెడ్యా'కు బీఆర్ఎస్ శ్రేణుల శుభాకాంక్షలు



**మరిపెడ,ఆగస్టు 20,మేజర్ న్యూస్(సూర్య):**
మాజీ మంత్రి,డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ 73వ జన్మదినాన్ని పురస్కరించుకుని డోర్నకల్ నియోజవర్గంలోని బీఆర్ఎస్ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం ఉగ్గంపల్లిలోని ఆయన స్వగృహంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా పార్టీ అధ్యక్షురాలు,మాజీ ఎంపీ మాలోతు కవిత,జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు నేతృత్వంలో మరిపెడ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ దంపతులను గజమాలతో సత్కరించి అనంతరం కేక్ కట్ చేయించారు.శుభాకాంక్షలు తెలిపినవారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామడుగు అచ్యుత రావు , మాజీ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు,మాజీ జడ్పిటిసి తేజావత్ శారదా రవీందర్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు సింధూర రవి,మాజీ వైస్ ఎంపిపి గాదె అశోక్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు అయూబ్ పాషా,నాయకులు జరుపుల కాలునాయక్, అజ్మీర హరినాయక్,దిగజర్ల ముఖేష్,మహిపాల్ రెడ్డి, గంధసిరి కృష్ణ,భాస్కర్, అజ్మీర రెడ్డి నాయక్,షేక్ మక్సూద్,లతీఫ్,హుస్సేన్, కేలోత్ వస్రం,దిగజర్ల శ్రీనివాస్,పట్ల వంశీ, చిదుముల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సృజన్ కుమార్ కు శుభాకాంక్షలు



**దేవరుప్పుల ఆగస్టు 20 మేజర్ న్యూస్ (సూర్య):**
79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉద్యోగరీత్యా ఉత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులకు అందించిన అవార్డులలో దేవరప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్నది విధితమే. బుధవారం ఎస్ఐ సృజన్ కుమార్ ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్ట్ బడుగు శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పత్తెపురపు శేఖర్ ఉప్పుల విజయ్ మధు తదితరులు.

## గణేష్ నవరాత్రులకు అనుమతి తప్పనిసరి - మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్



**మరిపెడ,ఆగస్టు 20,మేజర్ న్యూస్(సూర్య):**
గణేష్ నవరాత్రులకు మరిపెడ సర్కిల్ పరిధిలోని గణేష్ కమిటీలు తప్పనిసరిగా సంబంధిత వెబ్ సైట్ ద్వారా అనుమతులు పొందాలని, విద్యుత్ వినియోగంపై విద్యుత్ శాఖల అనుమతులు పొందాలని మరిపెడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్ సూచించారు. బుధవారం ఆయన మరిపెడ మునిసిపాలిటీ పరిధిలోని మాకుల చెరువు వద్ద ఏర్పాటు చేస్తున్న నిమజ్జనం ఘాట్ ను పరిశీలించారు. పట్టణం నుంచి ఘాట్ వచ్చే వినాయక విగ్రహాలు,ఇన్, ఔట్ దారుల ఏర్పాటుకు సంబంధించి పలు సూచనలు చేశారు.ఆయన వెంట ఎస్ఐ బొలగాని సతీష్,కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్జల్ తదితరులున్నారు.

# దేశానికి రాజీవ్ సేవలు ఎనలేనివి

**- కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి**

**- ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి**



**మరిపెడ,ఆగస్టు 20,మేజర్ న్యూస్(సూర్య):** భారత దేశ అభివృద్ధి కోసం దేశంలో ఐటీ రంగం ఏర్పాటు చేసి ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు రప్పించడంలో మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ కృషి ఎనలేనిదని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,నూకల అభినవ్ రెడ్డి అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని మునిసిపల్ కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డితో కలిసి వారు పూల మాలవేసి నివాళులర్పించారు.దేశంలో విప్లవాత్మకమైన మార్పులతో అన్ని వర్గాలను కలుపుకుపోతు ముందుగు సాగిన దేశ నేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మండల నాయకులు కోట వెంకట్ రెడ్డి, షేక్ అఫ్జల్, వీసారపు శ్రీపాల్ రెడ్డి, బోర గంగయ్య, గుండగాని వెంకన్న,సయ్యద్ సర్వర్, షేక్ యాకుబ్ పాషా, కారంపూడి ఉపేందర్,బల్లెం రవి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పొదుపు... ప్రగతికి మలుపు

**కేసముద్రం,ఆగస్టు 20:**




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల యందు బుధవారం విద్యుత్ ప్రమాదాల నివారణ, రక్షణ చర్యలు పై అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ ఆపరేషన్ డివిజనల్ ఇంజనీర్ పి విజయ్,సేఫ్టీ ఆఫీసర్ డివిజనల్ ఇంజనీర్ హీరాలాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరాలాల్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు నిర్లక్ష్యం ద్వారానే జరుగుతాయని ప్రజలు జాగ్రత్తతో విద్యుత్ కి సంబంధించిన పరికరాలకు దూరంగా ఉండి, ఇంట్లో వాడే విద్యుత్ పరికరాలను నాణ్యమైనవి ఉపయోగిస్తే ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ఈ సందర్భంగా డివిజన్ ఇంజనీర్ డి ఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రమాదాలను నివారించేందుకు ఇండ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడుతున్నప్పుడు త్రీ పిన్ ప్లగ్ వాడాలని, ప్రతి ఇంటికి ఎర్తింగ్ పైప్ అమర్చాలని, బట్టలు వేలాడదీయుడకు జి ఐ వైర్ ఉపయోగించ కూడదని, తీగల జాయింట్ల వద్ద టేపు వేసి భద్రంగా అమర్చాలని, చేపలను పట్టడానికి జంతువులను వేటాడుటకు కరెంటు తీగలు వాడకూడదని, సెల్ ఫోన్స్ చార్జింగ్ పెట్టి మాట్లాడకూడదని భద్రతపరమైన సూచన చేశారు. అదేవిధంగా ఒక యూనిట్ విద్యుత్తు తయారీకి 650గ్రాముల బొగ్గు అవసరమవు తుందని, ఒక కేజీ కార్బన్ డయాక్సైడ్ విడుదలవు తుందని, వీటిని నివారించుటకు విద్యుత్తును పొదుపు చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు అని పిలుపు నిచ్చారు. విద్యుత్తు ఎంత అవసరమైనదో అంత ప్రమాదకరమని, విద్యుత్ కి సంబంధించిన ప్రమాద కరమైన సమాచారాన్ని 1912 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫోన్ చేసి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల అసిస్టెంట్ ఇంజనీర్, కల్వల పాఠశాల పూర్వ విద్యార్థి కుదురుపాక రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, ఉపాధ్యాయ బృందం రాచకొండ ఏకాంబరం, తండా సదానందం, వేముల నాగేందర్, రాగి బిక్షపతి, మహంకాళ ఏకాంబరం,బాలషౌరెడ్డి, రాజేంద్ర చారి, ఎండి జుబేర్ అలీ, కే రాములు, మార్గం శ్రీనివాస్,ఓడపల్లి రాము,ఆవుల లింగయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ ప్రజా సంఘం మండల అధ్యక్షుని నియామకం.

**కురవి ఆగస్టు 20,మేజర్ న్యూస్ (సూర్య ):**



తెలంగాణ బీసీ ప్రజా సంఘం కురవి మండల అధ్యక్షునిగా గుండ్రాతి మడుగు గ్రామానికి చెందిన మాచర్ల హరీష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ తెలిపారు.ఈ మేరకు బుధవారం వరంగల్ లో తమ కార్యాలయంలో నియామక పత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ బీసీ ల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర కార్యదర్శి గుడికందులవీరేశం, రాష్ట్ర కన్వీనర్ బండారి దేవేందర్, వాసం సాంబయ్య. సురేష్ ,చిత్తారి సంజీవ్ కుమార్ రజిత, జిల్లా యూత్ అధ్యక్షులు రాజేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కెనరా విద్యాజ్యోతి స్కీం ద్వారా కేజీబీవీ విద్యార్థులకు ఆర్థిక సహాయం

**ఆత్మకూరు,ఆగస్టు 20, మేజర్ న్యూస్ (సూర్య):**



బుధవారం ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల కేజీబీవీ ఆత్మకూరు పాఠశాలలోకెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ నవీన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థినుల లో వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు " కెనరా విద్యా జ్యోతి" స్కీం ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ చింతల నవీన్ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎంపికైన ఆరుగురు విద్యార్థినులు పెరుమాండ్ల తులసి ,000/-,మేకల శ్రీదివ్య 5,000/-, వాసాల యశస్విని 5,000/-,భూక్య సంజనా 3,000/-, పసునూరి సమీరా 3,000/-మరియు తనుగుల సాత్విక 3,000/-ఈ ఆర్థిక సహాయం విద్యార్థినుల చదువుకు, భవిష్యత్తు లో ఉన్నత విద్యకు దోహదం చేస్తుందని పాఠశాల సిబ్బంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి రెడ్యానాయక్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు.



**నర్సింహులపేట,ఆగస్టు20 సూర్య మేజర్ న్యూస్**

. డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ పుట్టినరోజు సందర్భంగా చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి బొకే అందజేశారు.ఈ కార్యక్రమంలో బోజ్జన్నపేట బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సుతారి వెంకన్న మాజీ ఉపసర్పంచ్ రాంపెల్లి రమేష్, మూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ అనిల్, బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శులు చింత మల్లయ్య కన్నా, బూరుగుల రమేష్, గౌరవ అధ్యక్షులు బేతమల రవి, ఇస్సాంపల్లి సైదులు తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.